

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 191 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 11, జూన్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# చట్టాల ఉల్లంఘన.. సమాజ నాశనమే !



- నేరస్తులపై పెరుగుతున్న "పోలీస్ "నజర్
- పోలీస్ చట్టాల పవర్ చూపించాలి
- అసాంఘిక శక్తుల భరతం పట్టుడే
- ఇకపై "నో" ఫ్రెండ్లీ పోలీసింగ్
- రౌడీలా ఆగడాలను అరికట్టాల్సిందే
- సామాన్యులను వేధిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలి
- నిజాయితీని పెంపొందించడానికి దూసుకు వస్తున్న పోలీస్ శాఖ
- పోలీస్ భాసా మజాకా కఠిన నిర్ణయాలతో కదం తొక్కుతున్నారు
- రాష్ట్ర పోలీస్ శాఖ కొత్త నియమాలతో దూసుకుపోతుంది
- డ్రగ్స్ రహిత తెలంగాణను నిర్మించి తీరాల్సిందే
- మద్యం షాపులపై కొరడా జులిపించండి
- ఆకతాయిలను తుక్కుతుక్కు తన్నాల్సిందే
- అమాయక ప్రజలను వేధిస్తున్న భూకబ్జాదారులను దంచి కొట్టండి
- తెలంగాణ రాష్ట్రంలో దోపిడీదారుల్లా తయారవుతున్న భూకబ్జాదారులు

డాక్టర్ బరిగెల శివ


హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

అసాధారణ నిర్ణయాలను అమలుపరచడంలో పోలీసులపై ప్రజలకు బలమైన విశ్వాసం పెరుగుతుందని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.రాష్ట్ర పోలీస్ బాస్ సీవి ఆనంద్ ఐపీఎస్ రాష్ట్ర పోలీస్ శాఖను పటిష్టం చేయడం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారని తెలిపారు.ప్రజల మనోభావాలకు అనుగుణంగా పేద ప్రజలకు రక్షణ కల్పించడానికి పోలీస్ శాఖను ఉన్నత స్థాయిలో బలోపేతం చేయాలనే నిర్ణయాలను అమలుపరుస్తుండడం తెలంగాణ రాష్ట్ర చరిత్రలో గొప్పతనంగా భావించాలన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ ముసుగులో పేదలకు ఎక్కువ శాతం అన్యాయం జరిగిందని 12 సంవత్సరాల తెలంగాణ రాష్ట్ర చరిత్రలో పోలీస్ శాఖ ద్వారా ఎక్కువగా లబ్ధి పొందింది రాజకీయ నాయకులేనని గుర్తు చేశారు.రాజకీయ నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం,వాళ్లు సిఫారసు లేఖలిస్తే పోలీస్ పోస్టింగ్స్ లభిస్తాయని నమ్మబలికి కేవలం రాజకీయ నాయకులకు మాత్రమే ఎక్కువ శాతం పోలీసు వ్యవస్థ పని చేసిందని నిజమని నమ్మాల్సిన అవసరం ఉందన్నారు. అందువల్ల ప్రజల్లో పోలీసు వ్యవస్థపై పెద్దగా నమ్మకం లేకుండా పోయిందన్నది పోలీస్ బాస్ గమనించి ఉన్నపాటుగా పోలీస్ శాఖలో భారీ మార్పులు

- మిగతా 2లో..













## ప్రజల నమ్మకాన్ని నిలబెడుతున్న జై భీమ్

అంబేద్కర్ ఆశయాల సాధనలో జై భీమ్ టీవీ పాత్ర అభినందనీయం

గొప్ప ఆశయాన్ని ఘనంగా నడిపిస్తున్నాం

అంబేద్కర్ ఆశయాల మెరవేర్పు ముందు ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నాము

జై భీమ్ టీవీ ఫౌండర్ డాక్టర్ బరిగెల శివను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

4



## ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు జన్మదిన శభాకాంక్షలు

ఆత్మీయ పలుకరింపులో అందనంత అభిమానం ప్రజల మనిషి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు ఆత్మీయ వేడుకలో శాలువాతో సన్మానం చేసిన డాక్టర్ బరిగెల శివ,డాక్టర్ సుగుణకర్ రాజ్



4

## దర్శక దిగ్గజం భారతీరాజ కన్నుమూత

తమిళ చిత్రపరిశ్రమ దిగ్భ్రాంతి

6

## భారతీరాజా మృతి తీరని లోటు

ఆయన దర్శకత్వంలో నటించడం గొప్ప అనుభూతి

నివాళి అర్పించిన మెగాస్టార్ చిరంజీవి

7





## ఇకపై నో ఫ్రెండ్లీ పోలీసింగ్: డీజీపీ సీవీ ఆనంద్

ప్రజలను గౌరవిస్తాం.. రౌడీలు, గుండాలకు మాత్రం ఉపేక్ష లేదు

తెలంగాణలో మావోయిజం అంతమైందని వెల్లడి

గ్రేహౌండ్స్ విభాగంలో మార్పులు.. 1700 మంది సిబ్బంది బదిలీ

సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

5

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఇస్త్రారిని కఠినంగా శిక్షించాలి

ఇస్త్రారి అవినీతి అసాంఘిక కార్యక్రమాలను వెలుగులోనికి తేవాలి

ఇస్త్రారి ఉద్యోగ అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

గతంలో ఇస్త్రారిపై ఇచ్చిన వినతి పత్రాల ఆధారంగా విచారణ చేపట్టాలి

విశ్వవిద్యాలయ చట్టాలకు ఇస్త్రారి ఒక్కనికే మినహాయింపేంది

ఇస్త్రారి పై చర్యలు వేగవంతం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తాం

యూనివర్సిటీ మాజీ హాస్టల్ డైరెక్టర్ ఇస్త్రారిపై వేసిన కమిటీ రిపోర్టును విడుదల చేయాలి

ఇస్త్రారీపై గతంలో వచ్చిన అవినీతి ఆరోపణలపై పలుమార్లు వీసీకి పిర్యాదు

అవినీతి పరులకు వత్తాసు పలుకుతున్న కెయూ అధికారులు

అవినీతి అఫైర్స్ ఉన్న వ్యక్తికీ స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ ఇవ్వడం చాలా సిగ్గుచేటు

వెంటనే ఇస్త్రారీపై వేసిన కమిటీ రిపోర్టును బహిర్గతం చేసిన, స్టూడెంట్స్ అఫైర్స్ డీన్ పదవి నుండి తొలగించాలి

డిఎస్ఏ, పిడిఎస్యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వీసీకి వినతిపత్రం అందచేత



**కేయూ క్యాంపస్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ యూనివర్సిటీ మాజీ హాస్టల్ డైరెక్టర్ మామిడాల ఇస్త్రారిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై 2022 ఏప్రిల్ నెలలో అప్పటి యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య డేవిడ్ ఆధ్వర్యంలో వేసిన కమిటీని రిపోర్టును బహిర్గతం చేయాలనీ కాకతీయ యూనివర్సిటీ వీసి రిజిస్ట్రార్ కి డిఎస్ఏ, పిడిఎస్యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయా విద్యార్థి సంఘాల బాధ్యులు కామగోని శ్రావణ్, మర్రి మహేష్ లు మాట్లాడుతూ ఇస్త్రారీ అవినీతిపై కమిటీనీ ఏర్పాటు చేసి దాదాపు నాలుగు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు కమిటీ రిపోర్టును బహిర్గతం చేయకపోవడం చాలా సిగ్గుచేటు అని, ఒక అవినీతి కుంభకోణంలో ఎఫైర్స్ ఉందని భావించిన యూనివర్సిటీ అధికారులు ఆయనపై ఒక కమిటీని కూడా ఏర్పాటు చేయగా అలాంటి అవినీతి ఆరోపణలను ఎదుర్కొంటున్న సదురు వ్యక్తికి స్టూడెంట్స్ ఎఫైర్ డీన్ అనే పదవిని కట్టబెట్టడం ముమ్మాటికి సిగ్గుచేటు,నేరం లాంటిదని అలాంటి వ్యక్తిని వెంటనే స్టూడెంట్స్ ఎఫైర్ డీన్ పదవి నుంచి తొలగించాలని, అలాగే ఆయనపై వేసిన కమిటీ రిపోర్టును బహిర్గత పరచాలని కోరినట్లు తెలిపారు.ఇస్త్రారి హాస్టల్ డైరెక్టర్ అనే పదవిని అడ్డం పెట్టుకొని, తన సొంత అకౌంట్లోనికి విద్యార్థుల సొమ్మును తర్జుమా చేసుకొని సెల్ఫ్ చెక్కుల రూపంలో హాస్టల్ నియమాలకు విరుద్ధంగా డబ్బులు దండుకున్నాడని అతడు స్వతహాగా తీసుకున్న డబ్బులు చెక్కుల నెంబర్లతో సహా వెలుగులోనికి వచ్చినప్పుడు అధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తినట్టుగా వ్యవహరిస్తూ ఇంకా ఇస్త్రారికి సపోర్ట్ చేయడం, సహకరించడం విడ్డూరంగా ఉందని అన్నారు.అధికార మోజులో విద్యార్థులపై కేయూ ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా కేసులు నిర్వహించిన ఇస్త్రారిపై క్రిమినల్ చీటింగ్ నేరం లాంటి పలు రకాల కేసులు నమోదు చేయబడి ఉంటుండగా కేయూ అధికారులు మాత్రం వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా విశ్వవిద్యాలయ అధికార పదవుల్లో కొనసాగిస్తూ విశ్వవిద్యాలయ నియమాలకు తూట్లు పొడుస్తున్నారని విద్యార్థి సంఘాలు మండిపడడం జరిగిందన్నారు.కమిటీ నివేదిక మాయమైందని అధికారులు చెప్పడంలో ఎవరి నిజాయితీ ఏమిటో ఏమాత్రం అర్థం కావడం లేదని విద్యార్థులు వాపోయారు.ఇస్త్రారి అవినీతి లెక్కలు బయటపడే వరకు వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా వీసీని,రిజిస్ట్రార్ ను డిమాండ్ చేస్తూ తక్షణమే ఇస్త్రారిని కఠినంగా శిక్షించాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎస్ఏ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ, పిడిఎస్యూ నాయకులు సురేష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# సీపీజెట్ దరఖాస్తుల గడువు పొడిగించాలని వినతి

కన్వీనర్‌కు బీఎస్ఎఫ్, డీఎస్ఏ నాయకుల వినతిపత్రం



**హన్మకొండ, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే సీపీగెట్ (కామన్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎంట్రన్స్ టెస్ట్) దరఖాస్తుల గడువును పొడిగించాలని బహుజన విద్యార్థి సంఘం (బీఎస్ఎఫ్), డెమొక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ (డీఎస్ఏ) నాయకులు సీపీజెట్ కన్వీనర్ కట్ల రాజేందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇంకా లక్షలాది మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని, అందువల్ల సీపీగెట్ దరఖాస్తుల చివరి తేదీని కనీసం వారం రోజుల పాటు పొడిగించాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని గడువు పెంపుపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపై స్పందించిన సీపీజెట్ కన్వీనర్ కట్ల రాజేందర్ విద్యార్థుల అభ్యర్థనను పరిశీలించి గడువు పొడిగింపునకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు బొట్ల మనోహర్, డీఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రవణ్‌తో పాటు పలువురు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# చట్టాల "ఉల్లంఘన"సమాజ" నాశనమే






మొదటి పేజీ తరువాయి

తీసుకురావడానికి ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ రాష్ట్రంలోని పోలీస్ ఉన్నత కార్యాలయాల్లో పోలీస్ శాఖల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి పోలీస్ స్టేషన్స్ ఏ విధమైనటువంటి విధులను నిర్వహించాలో ఏవిధమైనటువంటి నిర్ణయాలను అమలుపరచాలో పోలీస్ బాస్ నిర్ణయించి నిర్ధారించి రాష్ట్ర పోలీస్ శాఖకు దిశా నిర్దేశం చేయడం సామాజిక తెలంగాణలో ప్రజలకు ఏ విధమైనటువంటి లాభం జరుగుతుందని ఆశిస్తారో అలాంటి లాభం చేకూర్చబడే విధంగా ఉందని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారన్నారు.వేల సందర్భాల్లో పోలీసులు పేద ప్రజల వినతి పత్రాలు తీసుకోవడానికి కూడా సాహసం చేయలేని రాజకీయ ఒత్తిళ్లు కలవని అలాంటి వాటన్నింటినీ బేషరతుగా విస్మరింపజేసి పేద ప్రజల కొరకు మాత్రమే ఎలాంటి ఆంక్షలులేని విధంగా పోలీసులు పోలీసు అధికారులు పోలీస్ శాఖ రాష్ట్ర ప్రజలకు సేవ చేయాలనేది ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని సాగుతున్న తీరు నా భూతో నా భవిష్యత్తుల మారిపోనుందని అభినందించారు.రాష్ట్ర ప్రజలు పోలీస్ శాఖ నుండి ఏ విధమైనటువంటి సేవలను ఆశిస్తున్నారో వాటన్నిటిని తూచా తప్పకుండా నెరవేర్చే విధంగా పోలీస్ శాఖలో నూతనమైనటువంటి ప్రణాళికలను అమలుపరుస్తున్న తీరును బట్టి పోలీస్ బాస్ ను అభినందించాలన్నారు.రాష్ట్ర ప్రజల ప్రయోజనార్థం పోలీసుల సేవలు ఎంతటి ప్రధానమో ఇలాంటి నిర్ణయాలను చూసైనా కొంతం మంది పోలీసులు సామాన్య ప్రజలను వేధించే పద్ధతులను మానుకున్నప్పుడే రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు సిగ్గుతో తలదించుకోవాల్సి వస్తుందని తెలిపారు.ఒక రాష్ట్ర పోలీస్ అధికారిగా ప్రజలకు ఏ విధంగా మేలు చేయాలో ఉన్నతమైన కోణంలో ఆలోచన చేసి ప్రజల వైపు నిలబడుతున్న రాష్ట్ర పోలీస్ బాస్ ప్రత్యేకతను చూసి రాజకీయ నాయకుల్లో కూడా మార్పు రావాలని కోరారు.

**చట్టం అందరికీ సమానమే**

ఈ మధ్యకాలంలో ఎక్కడ చూసినా పోలీసులు రాజకీయ నాయకుల ప్రోత్బలానికి ఎక్కువగా అతి సన్నిహితమైన సేవలు చేసినట్లుగా తెలంగాణ ప్రజలు పెద్ద ఎత్తున విమర్శించిన సందర్భాలు కలవన్నారు.రాజకీయ నాయకులను మెప్పించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా చాలా చోట్ల సామాన్యులు వేధించిన పోలీసులు సామాన్యులపై అకారణంగా కేసులు కట్టడమే కాకుండా సంబంధం లేని కేసులలో ఇరికిస్తూ ఎఫ్ఐఆర్లు నమోదు చేస్తూ అలాంటి సామాన్యులపై ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం చేరవేయడమే కాకుండా లేనివి కల్పించి ఉన్నతాధికారులకు నివేదిక రూపంలో రాసి వాళ్ళ జీవితాలను నాశనం చేసిన దాఖలాలు ఎన్నో కలవన్నారు.అసలైన కరుడుగట్టిన నేరస్తులను,అసలైన కరుడుగట్టిన భూకబ్జాదారులను,అసలైన కరుడుగట్టిన ప్రజలను మోసగించి స్థిరాస్తులు సంపాదించుకున్న బ్రోకర్ గాళ్లను,వ్యాపారాల పేర్ల మీద వందల కోట్లు వేల కోట్లు సంపాదించి బ్యాంకుల రుణాలు పొందుకొని ఒకరకంగా ప్రస్తావించాల్సి వస్తే బ్యాంకులకు కన్నా లేసి ఉడాయించిన బాపతుగాల్లను,సైబర్ నేరాలకు పాల్పడిన వ్యక్తులను,ప్రభుత్వ ఆస్తులను దోచుకున్న వ్యక్తులను,అవినీతికి పాల్పడిన అధికారులను,అక్రమాలకు పాల్పడిన ఉద్యోగులను,నకిలీ పత్రాలు సృష్టించుకుంటూ రాష్ట్రవ్యాప్తంగా భూములు కబ్జాలు చేసిన బడా భూకబ్జాదారులను,ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని ప్రధానమైన కేసులలో కీలక నేరస్తులను శిక్షించాల్సిన పోలీసులు సాధారణమైన ఆటో డ్రైవర్లను మొదలుకొని కూలి పని చేసుకునే క్యాబ్ డ్రైవర్ లాంటి వ్యక్తులను పగబట్టి కేసులలో ఇరికిస్తూ రౌడీషీటర్లు నమోదు చేస్తూ వాళ్ళ జీవితాలను ఎందుకు పనికి రాకుండా చేయడమే కాకుండా పోలీస్ ట్రాక్ రికార్డులలో వాళ్లను తీవ్రమైన నేరస్తులుగా చిత్రీకరిస్తున్నారని అదే క్రమంలో ప్రతిరోజు అర్ధరాత్రి వేళ పోలీసులను వాళ్ళ ఇళ్లల్లోకి పంపిస్తూ తీవ్రమైన నేరస్తులుగా పరిగణించే కుయుక్తులను కుటిలమైన పనులను కొనసాగిస్తూ రాజకీయ నాయకుల జోకుడులకు బానిసలైపోయి పోలీస్ పతారను,పోలీస్ విలువలను పూర్తిగా దిగజార్చారని వాటన్నిటిపై పోలీస్ బాస్ దృష్టి పెట్టి అలా సామాన్యులను వేధిస్తూ కేసులు గట్టి రౌడీషీట్లు నమోదు చేసి వాళ్ళ జీవితాలను ఎందుకు పనికి రాకుండా చేసిన పోలీస్ అధికారుల జాబితాలను స్టేషన్ల వారీగా సిద్ధపరిచి వాళ్లను పోలీస్ ఉద్యోగంలోకెళ్లి తొలగించి సామాన్యులకు రక్షణగా నిలవడమే కాకుండా పోలీస్ చట్టాలను బతికించాలని, కాపాడాలని,కోరినారు.ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో రూపొందించబడే పోలీస్ చట్టాలు ప్రజలను వేధించి అక్రమంగా స్థిరాస్తులు సంపాదించుకున్న భూకబ్జాదారులను కఠినంగా శిక్షించేవిగా ఉండాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పోలీసులకు చట్టంతో పనిలేదని వాళ్ళు ఏం చేసినా చెల్లుబాటు అవుతుందనే దుర్బుద్ధి చాలామంది కిందిస్థాయి అధికారులలో కలదని అలాంటి అహంభావ దుర్బుద్ధి ఆలోచనలను పోగొట్టబడే విధంగా పోలీస్ బాస్ నిర్ణయించిన నియమాలకు కట్టుబడి పని చేస్తే సాధరణ ప్రజలకు తప్పకుండా మేలు జరుగుతుందని ఆశిస్తున్నామన్నారు.చట్టం ప్రతి ఒక్కరికి సమానమే అని అది సామాన్యులైన ఉన్నతమైన వాళ్ళైనా పోలీసులైనా రాజకీయ నాయకులైన ప్రతి ఒక్కరు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పోలీస్ చట్టాలకు లోబడి మాత్రమే పనిచేయాలని ఎవరి ఇష్టం వచ్చినట్లు వారు వ్యవహరిస్తూ చట్టాలను అతిక్రమించిన వ్యవస్థలను అతిక్రమించిన పోలీస్ నియమాలను వ్యతిరేకించిన ప్రజాస్వామ్య విలువలను వ్యతిరేకించిన రాజ్యాంగ విలువలను ఉల్లంఘిస్తూ వ్యతిరేకించిన కఠినంగా శిక్షించాల్సిందేనని కోరారు.

**మారణాయుధాల సమీకరణ..**

తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ సంస్థ రహస్య సమావేశాలు నిర్వహిస్తూ ఆర్ఎస్ఎస్ కార్యాలయాలలో మారణాయుధాలు సమీకరిస్తున్నారని పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నప్పటికీ తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు వాళ్లను కనీసం మందలించిన దాఖలాలు లేవని గుర్తు చేశారు.పైగా రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ప్రతి 100 కేసులలో సైబర్ కేసుల నుండి మొదలుకొని సాదరణ దాడులను,సాధారణ కేసులను మొదలుకొని మహిళల వేధింపుల కేసులు మొదలుకొని దొంగతనాల కేసులు మొదలుకొని రాజకీయ నాయకులపై వికృత చేష్టలు మొదలుకొని మతకల్లోలాలు చెలరేగిస్తూ దాడులు చేయడం మొదలుకొని పాస్టర్ లపై దాడులు చేయడం సంఘాలపై దాడులు చేయడం ఈ విధంగా ప్రస్తావించాల్సి వస్తే లెక్కలేనన్ని అడ్డమైన పనులకు పూనుకుంటూ తెలంగాణ సమాజాన్ని, తెలంగాణ ప్రజాస్వామ్య విలువలను తెలంగాణ సాధారణ ప్రజల హక్కులను కాలరాస్తున్నారని రాష్ట్ర పోలీస్ బాస్ దృష్టికి తీసుకెళ్లారు.ఆర్ఎస్ఎస్ ముసుగు వేసుకొని ప్రభుత్వ వ్యవస్థలను, సంస్థలను భ్రష్టు పట్టిస్తున్నది అవినీతి అక్రమాలు కొనసాగిస్తున్నది ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులేనని వాళ్లంతా ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో పందికొక్కుల పేరుకుపోయి వ్యవస్థలో నిధులను విపరీతంగా దోచుకుంటున్నారని ఆడవాళ్ళ మానప్రాణాలతో చెలగాటలాడుతున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.అతి ప్రాముఖ్యమైన విషయాన్ని ప్రస్తావించాల్సి వస్తే తెలంగాణ రాష్ట్రంలో ఒక ప్రత్యేకమైన ఆర్ఎస్ఎస్ ప్రైవేట్ సంస్థను నిర్మించుకొని ప్రభుత్వాల పేర్లు చెప్పుకుంటూ లెక్కలేనంతగా ప్రైవేట్ వ్యక్తుల రూపంలో నిధులను వసూళ్లకు పాల్పడుతున్నారని సభలు సమావేశాలు నిర్వహిస్తూ మతాలను రెచ్చగొడుతూ ఇతర మతస్తులపై ఇతర ప్రజలపై తీవ్రమైన దాడులు చేస్తూ చలాయించుకుంటున్నారని అలాంటి వాళ్లపై సాధారణ కేసులు కూడా నమోదు చేయడానికి పోలీసులు వెనకడుగు వేస్తున్నారని దీన్నంతటిని గమనిస్తుండగా రాష్ట్ర పోలీస్ బాస్ తీసుకున్న నిర్ణయంలో ఆర్ఎస్ఎస్ అల్లరి మూకలు అతిథులవుతారా,చర్యలకు పాత్రులవుతారా తెలంగాణ రాష్ట్ర ప్రజలు తీవ్రమైన వేదనతో అడుగుతున్నారని తెలిపారు.సోషల్ మీడియాలలో చిందులు వేయడం స్థాయికి మించి మహిళలను విచక్షణ రహితమైన పదజాలాలను ఉపయోగిస్తూ,బూతులతో రెచ్చిపోయే వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు.మతం అనే మారణాయుధాన్ని తయారుచేసి ప్రజలను రెచ్చగొడుతూ ప్రజలకు ప్రజలే దాడులు చేసుకునే విధంగా ఇతర మతస్తులపై దాడులు చేయబడే విధంగా ప్రేరేపిస్తున్న వాళ్లను క్షేత్రస్థాయిలో పసిగట్టి వాళ్ళు ఎలాంటి వారైనా కఠినమైన శిక్షలకు అర్హులు కాబడే విధంగా పోలీసుల చర్యలు ఉండాలని కోరారు.ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగులలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలు నిర్వహిస్తూ మతాలను రెచ్చగొడుతూ ఆర్థికంగా లబ్ధి పొందుతూ అక్రమంగా డబ్బుల వసూళ్లకు పాల్పడుతూ,సామాన్యులపై దాడులు చేయిస్తూ మహిళలను విచక్షణ రహితంగా బూతులు తిడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులను కోరుతూ ఆర్ఎస్ఎస్ స్థావరాలపై,సమావేశాలపై రహస్యంగా రెక్కీ నిర్వహించాలని కోరారు.ప్రభుత్వ అనుమతులు లేకుండా రహస్యంగా మారణాయుధాలను సమీకరించుకుంటూ ప్రజలపై దాడులకు పాల్పడే విధంగా చేస్తున్న ఆర్ఎస్ఎస్ ముఖ్య నాయకులను,ఉద్యోగ అధికారులను పసిగట్టాలని కోరారు.ఆర్ఎస్ఎస్ అక్రమదారుల్లో లెక్కలేనంత మంది ఉద్యోగులు ఉన్నారని గుర్తు చేశారు.శాంతియుత మార్గాలను హింస మార్గంగా ప్రేరేపిస్తూ హోరెక్కిస్తున్న వ్యక్తులను శక్తులను రాజకీయ నాయకులను భూకబ్జాదారులను కఠినంగా శిక్షించాలని కోరారు.ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రేరేపిస్తున్న ప్రతి ఒక్కరిని పోలీసుల శిక్షలకు పాత్రులను చేయాలని కోరారు.

**సమాజంలో అల్లర్లు సృష్టిస్తున్నదెవరు..**

సమాజంలో ఎక్కువగా అల్లలు సృష్టిస్తున్నది రాజకీయ నాయకులేనని రాజకీయ పార్టీల మధ్య జరుగుతున్న వైరుధ్యాలను గొడవలుగా మలిచి అల్లర్ల రూపంలో ప్రజలపై,ఆయా పార్టీల కార్యకర్తలపై రుద్దుతున్నారని తీవ్రంగా విమర్శించారు.ప్రధాన అల్లర్లను ప్రధాన గొడవలను చిల్లర గ్రూపుల సమూహాలను ప్రేరేపిస్తున్నది మాత్రం విద్యాసంస్థలలో ఉంటున్న అధికారులేనని ముందుగా వాళ్ళ ఆగడాలపై ప్రత్యేకమైన నిఘా వేయాల్సిన అవసరం ఉందని అలాంటి వాళ్లను గుర్తించకపోవడం వలన విద్యాసంస్థలలో విశ్వవిద్యాలయాలలో విపరీతమైన అల్లర్లు జరుగుతున్నాయని వాటి వల్ల ఎక్కువ శాతం పోలీసు అధికారులు అధికార ముసుగులో తప్పులకు పాల్పడుతున్న ఉన్నతాధికారులకు మాత్రమే సహకరిస్తున్నారని కానీ నిజాన్ని గమనిస్తుండగా అధికారులు అధికార ముసుగులో తప్పులు చేస్తూ అల్లర్లను సృష్టిస్తూ వాళ్లే కేసులు గడుతూ పోలీసు వ్యవస్థను అభాసుపాలు చేస్తున్నారన్నది ముఖ్యంగా పసిగట్టాల్సిన విషయం అన్నారు.

**మాదకద్రవ్యాల నిర్మూలన..**

తెలంగాణ రాష్ట్రంలో గంజాయి డ్రగ్స్ లాంటి ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు కిందిస్థాయి ప్రభుత్వ వ్యవస్థలైన ప్రభుత్వ పాఠశాలల వరకు పాకినాయంటే అతియో శక్తి కాదన్నారు.పోలీస్ అధికారులు శాంతిభద్రతలను నియంత్రించే క్రమంలో సైన్స్ కు సంబంధించిన పరిశ్రమ కేంద్రాలలో ఎక్కువ శాతం డ్రగ్స్ తయారు చేయబడుతున్నాయని ప్రైవేట్ ప్రధాన ల్యాబ్ సెంటర్లలో మాదకద్రవ్యాలు సిద్ధపాటు చేయబడుతున్నాయని చాలా సందర్భాల్లో పోలీస్ అధికారులు అంచనాలు వేసి పలు ప్రైవేట్ ల్యాబ్ లను సీజ్ చేస్తూ చర్యలు తీసుకున్న దాఖలాలు కలవని గుర్తు చేశారు.రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న డ్రగ్స్ కేంద్రాలపై డ్రగ్ ఇన్స్పెక్టర్ల పర్యవేక్షణ లేకపోగా డ్రగ్ ఇన్స్పెక్టర్లే ప్రైవేట్ వ్యక్తులతో చేతులు కలిపి డ్రగ్స్ దందా నడిపిస్తున్నట్లుగా కొన్ని ప్రాంతాలలో అధికారుల తీరుపై అనుమానాలు వ్యక్తమౌతూ రుజువు చేయబడుతున్నాయని గుర్తుచేశారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో గంజాయి మొక్కలు కలుపు మొక్కలుగా పెంచబడుతూ పొగాకు పదార్థాలను అమ్ముకుంటున్నట్లుగా దర్జాగా రోడ్లపై పాఠశాలలలో కళాశాలలో విశ్వవిద్యాలయాలలో అమ్ముకుంటున్నారని ఇప్పటికే అంతర్జాతీయ గంజాయి ముఠాలను తెలంగాణ పోలీసులు చాకచక్యంగా పట్టుకుంటూ పలు కేసుల్లో ఇరికించినప్పటికిని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి స్థావరాల పెంపుదలపై గంజాయి అమ్మకాలపై పెద్ద ఎత్తున చర్యలు జరగడంలేదని ప్రజలు భావిస్తున్నారన్నారు. అంతేకాకుండా గంజాయి మొక్కలను తెల్ల సిగరెట్ల రూపంలో సిద్ధపరిచి యువతకు అమ్ముతున్నారని తెలంగాణ రాష్ట్రంలోని ప్రధాన విశ్వవిద్యాలయాలలో ఎక్కడ చూసిన తెల్ల సిగిరెట్ల రూపంలో గంజాయి అమ్మకాలు యదేచ్ఛగా సాగుతున్నాయని అబ్బాయిలే కాకుండా అమ్మాయిలు కూడా గంజాయిని స్వేచ్ఛగా తీసుకునే దుర్మార్గమైన స్థితికి విద్యా వ్యవస్థలు చేరువైపోయాయని గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల నిర్మూలన జరగడం ఎంతో అవసరం అన్నారు.నక్సలిజాన్ని తెలంగాణ రాష్ట్రంలో ఏవిధంగానైతే నిర్మూలన చేశారో కట్టడి చేశారో వాళ్ల ప్రభావం లేకుండాచేశామని భావిస్తున్నారో అంత కన్నా ప్రమాదకరమైన డ్రగ్స్ తయారీదారులను గంజాయి తయారీదారులను మాదకద్రవ్యాలు తయారీదారులను కొకైన్ తయారీదారులను గాలిస్తూ వెతికి పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు.మొత్తం మీదుగా తెలంగాణ రాష్ట్రంలో ఫ్రెండ్లీ పోలీసింగ్ ముసుగులో జరిగిన ప్రైవేట్ దందా అంతా ఒక వర్గానికి లబ్ధి చేకూర్చబడిందని అదేవిధంగా నో ఫ్రెండ్లీ పోలీసింగ్ అనే విధానం పోలీస్ చట్టాలకు అనుగుణంగా కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరడమే కాకుండా అసాంఘిక శక్తుల ఆగడాలను క్షమించకుండా పోలీస్ బాస్ ఆలోచనలను తూచా తప్పకుండా పాటిస్తూ తెలంగాణలో సామాజిక ధర్మాన్ని సామాజిక న్యాయాన్ని సాధారణ ప్రజల రక్షణను కట్టుబడి పని చేసినట్లయితే తెలంగాణ రాష్ట్రం భారతదేశ వ్యాప్తంగా ప్రత్యేకమైన రాష్ట్రంగా గుర్తించబడే ఆస్కారాలు ఉంటాయని అన్నారు.దేశ చరిత్రలో చిరస్థాయిగా చుపోగలదని ఆశిస్తున్నామన్నారు.

# కడిపికొండ పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.డి. రాంకుమార్





**హన్మకొండ, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్.డి. రాంకుమార్ బుధవారం కడిపికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పీహెచ్‌సీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అవుట్ పేషెంట్ విభాగం, ప్రయోగశాల, ప్రసవ గది (లేబర్ రూమ్)లను పరిశీలించి సంబంధిత సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని సూచించిన ఆయన, పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య తక్కువగా ఉండటానికి గల కారణాలను వైద్యాధికారి, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పీహెచ్‌సీకి ఆరు కిలోమీటర్ల పరిధిలోనే ప్రధాన ఆసుపత్రులు అందుబాటులో ఉండటంతో గర్భిణులు అక్కడికే వెళ్తున్నారని సిబ్బంది వివరించగా, కనీసం మూడు కిలోమీటర్ల పరిధిలోని ప్రజలకు అవగాహన కల్పించి పీహెచ్‌సీలో ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం నేచురోపతి డిస్పెన్సరీని సందర్శించిన డీఎంహెచ్‌వో, మొదటి త్రైమాసిక గర్భిణులకు ప్రతిరోజూ కనీసం గంటసేపు సులభమైన వ్యాయామాలు నేర్పించాలని సూచించారు. అలాగే రక్తపోటు, మధుమేహం బాధితులకు కూడా వారు చేయగలిగే తేలికపాటి వ్యాయామాలను బోధించి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేయాలని నేచురోపతి శిక్షకునికి సూచించారు. 30 సంవత్సరాల పైబడిన 30,721 మందికి స్క్రీనింగ్ నిర్వహించాల్సి ఉండగా ఇప్పటివరకు 15,167 మందికి మాత్రమే పరీక్షలు నిర్వహించినట్లు అధికారులు తెలియజేశారు. మిగిలిన వారందరికీ కూడా పరీక్షలు పూర్తి చేసి ప్రభుత్వ వైద్య సేవలు, మందుల వినియోగంపై అవగాహన కల్పించాలని డాక్టర్ రాంకుమార్ ఆదేశించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి నివేదికలను పరిశీలించిన ఆయన, కొన్ని సూచికల్లో వెనుకబడి ఉన్నట్లు గుర్తించి తదుపరి తనిఖీ నాటికి నిర్దేశిత లక్ష్యాలను పూర్తిస్థాయిలో సాధించాలని సూచించారు. అలాగే పీహెచ్‌సీలోని ప్రతి సిబ్బంది విధులు, పనితీరును సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, స్థానిక వైద్యాధికారి, ఎన్‌సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ శ్రీనివాస్, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ ఇర్ఫాన్‌తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాలలో పీజీ పరీక్షల నిర్వహణను పరిశీలించిన కేయూ వీసీ



**హనుమకొండ, జూన్ 10 /జై భీమ్ న్యూస్ :**

కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలో నిర్వహిస్తున్న పీజీ చివరి సెమిస్టర్ పరీక్షల నిర్వహణ తీరును బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాపరెడ్డి పరిశీలించారు. హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించిన ఆయన, పరీక్షల నిర్వహణ, పర్యవేక్షణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పరీక్షా హాళ్లు, ప్రశ్నపత్రాల పంపిణీ విధానం, ఇన్విజిలేషన్ నిర్వహణ, పరీక్షా కేంద్రంలో చేపట్టిన ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించిన వైస్ ఛాన్సలర్, పరీక్షలు పారదర్శకంగా మరియు నిబంధనలకు అనుగుణంగా నిర్వహించబడేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు, నిర్లక్ష్యాలకు తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశాల్లో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, పరీక్షా ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి పాటించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ రామచంద్రం, ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, రెహమాన్తో పాటు అధ్యాపకులు, పరీక్షల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాలరాస్తున్న బీజేపీ

### అడుప మహేష్ తీవ్ర ధ్వజం



**హనుమకొండ, జూన్ 10 / జై భీమ్ న్యూస్ :**

రాజ్యసభ ఎన్నికల నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ అనుసరిస్తున్న వైఖరి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తోందని పీసీసీ సోషల్ మీడియా మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్ తీవ్రంగా విమర్శించారు. బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభ అభ్యర్థిగా కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ దాఖలు చేసిన నామినేషన్‌ను తిరస్కరించడం వెనుక బీజేపీ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. తగినంత సభ్యుల బలం లేకపోయినా మూడో అభ్యర్థిని బరిలోకి దించడం అధికార దాహానికి, కుటిల రాజకీయాలకు నిదర్శనమని పేర్కొన్నారు. గతంలో మధ్యప్రదేశ్‌లో సహకార సంఘాల ఎన్నికల్లో జరిగినట్లుగానే ఇప్పుడు రాజ్యసభ ఎన్నికల్లో కూడా ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్నారని విమర్శించారు. చట్టపరమైన నోటీసులు, అక్రమ కేసుల పేరుతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. మహిళా సాధికారత గురించి గొప్పలు చెప్పుకునే బీజేపీ, మరోవైపు మహిళా నాయకురాలిపై ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడటం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. దేశంలో ఒకే పార్టీ పాలనను నెలకొల్పి నియంతృత్వ ధోరణులను బలపరచడానికే ఈ కుట్రలన్నీ జరుగుతున్నాయని వ్యాఖ్యానించారు. ఇది కేవలం ఒక రాజ్యసభ సీటుకు సంబంధించిన అంశం కాదని, దేశంలో ప్రజాస్వామ్యం మనుగడ సాగించాలా లేదా, సమాఖ్య వ్యవస్థ నిలబడాలా లేదా అనే కీలక ప్రశ్నతో ముడిపడి ఉన్న విషయమని తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రజాస్వామ్యవాదులు, రాజ్యాంగ పరిరక్షకులు బీజేపీ చేపడుతున్న అప్రజాస్వామిక, రాజ్యాంగ విరుద్ధ చర్యలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ చేస్తున్న ప్రజాస్వామ్య వ్యతిరేక ప్రయత్నాలు త్వరలోనే విఫలమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ డా. సత్య శారద





**వర్ధన్నపేట, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వర్ధన్నపేట మండలం బండౌతాపురం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో వరంగల్ జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ ప్రజలకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, రసాయన ఎరువుల వినియోగం, గ్రామ పరిశుభ్రత, మహిళల ఆరోగ్యం, బాలికల విద్య, పంట మార్పిడి, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు. రుతుపవనాల రాక ఆలస్యం కావచ్చనే అంచనాల నేపథ్యంలో రైతులు పంట మార్పిడికి సహకరించాలని కోరారు. వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ, గతంలో రైతులు అనుసరించిన సంప్రదాయ వ్యవసాయ పద్ధతులను పునరుద్ధరించాలని సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల జొన్నలు, మినుములు, పత్తి, ఆయిల్ పామ్ వంటి పంటలను సాగు చేయడం ద్వారా రైతులు మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల శ్వాసకోశ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉండటంతో పాటు నేల సారవంతతకు ఉపయోగపడే సూక్ష్మజీవులు నశిస్తాయని పేర్కొన్నారు. అలాంటి చర్యలకు పాల్పడితే జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. అధిక రసాయనాలు కలిగిన ఎరువులను ఇళ్లలో ఎక్కువకాలం నిల్వ ఉంచరాదని, వాటి నుంచి వెలువడే రసాయనాలు ఆరోగ్యానికి హానికరమని తెలిపారు. ఎరువులు వినియోగించే సమయంలో మాస్క్, గ్లౌజులు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. సింగిల్-యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని పిలుపునిచ్చిన కలెక్టర్, ప్లాస్టిక్ వల్ల పర్యావరణ కాలుష్యంతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందన్నారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. తడి, పొడి చెత్తతో పాటు బయోవేస్ట్, శానిటరీ వేస్ట్‌ను వేర్వేరుగా సేకరించడం ద్వారా రీసైక్లింగ్‌కు అవకాశం కలుగుతుందని, గ్రామాల్లో పరిశుభ్రత మెరుగుపడుతుందని తెలిపారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు వ్యాప్తి చెందకుండా నిరోధించి డయేరియా వంటి వ్యాధులను నివారించవచ్చని చెప్పారు. మహిళల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రత సమాజ అభివృద్ధికి కీలకమని పేర్కొంటూ పర్యావరణహిత సానిటరీ ప్యాడ్స్ వినియోగించాలని సూచించారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని, వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దడం ద్వారా సమాజ పురోగతికి దోహదపడాలని అన్నారు. గత విద్యా సంవత్సరంలో పదో తరగతి ఫలితాల్లో బాలికలు అత్యధికంగా 500కు పైగా మార్కులు సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ గ్రామసభలో గ్రామ సర్పంచ్ దశరథం, జడ్పీ సీఈఓ రామ్‌రెడ్డి, ఎమ్మార్వో విజయ్ సాగర్, ఎంపీడీఓ వెంకటరమణ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీపీగెట్ దరఖాస్తు గడువు పొడిగించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ వినతి




**హన్మకొండ, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర సీపీగెట్ (సీపీజెట్) 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన దరఖాస్తుల గడువును తక్షణమే పొడిగించాలని కోరుతూ స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రంకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా స్వేరో స్టూడెంట్స్ యూనియన్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు ఎల్తూరి సాయికుమార్ మాట్లాడుతూ, సీపీగెట్ 2026-27 ప్రవేశ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే గడువు ఈరోజుతో ముగియనున్న నేపథ్యంలో అనేక మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు, ఇతర కారణాల వల్ల ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోలేకపోయారని తెలిపారు. ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో ఉన్న విద్యార్థులకు అవకాశం కల్పించేందుకు సీపీగెట్ దరఖాస్తు గడువును మరికొంత కాలం పొడిగించాలని ఆయన కోరారు. గడువు పెంపు ద్వారా వేలాది మంది విద్యార్థులు ప్రయోజనం పొందే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సానుకూల నిర్ణయం తీసుకుని దరఖాస్తు గడువును వెంటనే పొడిగించాలని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు.

## భారతీయ జ్ఞానసంపదకు సంస్కృతభాష మూలాధారం

### పింగళి ప్రభుత్వ మహిళా కళాశాలకు సంస్కృత గ్రంథాల బహూకరణ

**హన్మకొండ, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

భారతీయ జ్ఞానసంపదకు సంస్కృత భాష మూలాధారమని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ లెఫ్టినెంట్ ప్రొఫెసర్ బత్తిని చంద్రమౌళి పేర్కొన్నారు. కేంద్ర సంస్కృత అకాడమీ ఆధ్వర్యంలో ప్రచురితమైన సంస్కృత గ్రంథాలను బుధవారం పింగళి ప్రభుత్వ మహిళా కళాశాలకు బహూకరించారు. కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అధ్యాపకుడు వేదాంతం హరికుమార్ ఈ గ్రంథాలను కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ చంద్రమౌళి మాట్లాడుతూ కేంద్ర సంస్కృత అకాడమీ రూపొందించిన ఈ గ్రంథాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. సంస్కృత భాషపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు భారతీయ సంస్కృతి, సాహిత్య వారసత్వాన్ని అర్థం చేసుకోవడానికి ఈ గ్రంథాలు దోహదపడతాయని పేర్కొన్నారు. వేదాంతం హరికుమార్ మాట్లాడుతూ సంస్కృత భాష ప్రాచీన భారతీయ విజ్ఞానానికి నిలయమని, విద్యార్థుల్లో సంస్కృత అధ్యయనంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఇటువంటి గ్రంథాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణారెడ్డి సహా కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మడతలపాటి ఆనంద్ ఎన్నిక



**దుగ్గొండి, జూన్ 10 / జై భీమ్ న్యూస్ :**

తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరమ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా మడతలపాటి ఆనంద్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ఉప సర్పంచులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నిక అనంతరం మడతలపాటి ఆనంద్ మాట్లాడుతూ, ఉప సర్పంచ్‌ల హక్కుల పరిరక్షణతో పాటు వారి అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గ్రామీణాభివృద్ధిలో ఉప సర్పంచ్‌ల పాత్ర కీలకమని పేర్కొంటూ, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ రాష్ట్ర ఉప సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షుడు బోట్ల కార్తీక్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు దండా నరేష్ తో పాటు దుగ్గొండి మండలం పరిధిలోని అన్ని గ్రామాల ఉప సర్పంచ్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్‌ల సంక్షేమం, హక్కుల సాధన, గ్రామాల అభివృద్ధి కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతానని మడతలపాటి ఆనంద్ స్పష్టం చేశారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# బాధ్యతను మించిన మానవత్వం

**గొప్ప మానవత్వాన్ని చాటుకున్న సీఐ**
**ఆపదలో అండగా నిలిచిన పర్వతగిరి సీఐ రాజగోపాల్‌కు ప్రశంసల వెల్లువ**

**వరంగల్(జై భీమ్ న్యూస్)**





ఉరుకుల పరుగుల జీవితంలో రోడ్డు ప్రమాదాలు జరిగినా చూసీచూడనట్లు వెళ్లిపోయే ఘటనలు పెరుగుతున్న ఈ రోజుల్లో,పర్వతగిరి సీఐ రాజగోపాల్ తన మానవత్వంతో అందరికీ ఆదర్శంగా నిలిచారు. విధి నిర్వహణకు వెళ్తున్న సమయంలో ప్రమాదంలో గాయపడిన దంపతులను కాపాడేందుకు ఆయన చూపిన చొరవ ప్రస్తుతం ప్రజల ప్రశంసలను అందుకుంటోంది. హంటర్ రోడ్డులోని జేఎస్ఎం కళాశాల సమీపంలో కారు, స్కూటీ ఢీకొన్న ప్రమాదంలో స్కూటీపై ప్రయాణిస్తున్న దంపతులు తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో పడిపోయారు. అదే సమయంలో అక్కడి నుంచి వెళ్తున్న పర్వతగిరి సీఐ రాజగోపాల్ ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించారు. తన విధుల కంటే ముందు మానవత్వాన్ని ప్రదర్శిస్తూ గాయపడిన వారికి తక్షణ సహాయం అందించారు. సీఐ రాజగోపాల్ వెంటనే ఒక ఆటోను ఏర్పాటు చేసి, గాయపడిన వ్యక్తిని అందులో ఎక్కించారు. అంతటితో ఆగకుండా స్వయంగా ఆటోలోనే తోడుగా వెళ్లి హంటర్ రోడ్డులోని మెడికవర్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యులతో నేరుగా మాట్లాడి అత్యవసర చికిత్స అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రమాదంతో భయాందోళనకు గురైన దంపతులకు ధైర్యం చెబుతూ కొండంత భరోసా ఇచ్చారు. సమాజంలో మానవీయ విలువలు తగ్గిపోతున్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో, సీఐ రాజగోపాల్ చూపిన సేవా భావం ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఒక పోలీసు అధికారి కేవలం చట్ట పరిరక్షకుడిగానే కాకుండా, అవసరమైన సమయంలో ప్రాణాలను కాపాడే రక్షకుడిగా కూడా వ్యవహరించగలడని ఆయన నిరూపించారు. సకాలంలో స్పందించి ఇద్దరి ప్రాణాలను కాపాడేందుకు చేసిన ఈ మానవతా సేవకు స్థానికులు, ప్రజాప్రతినిధులు, సామాజిక వర్గాల నాయకులు సీఐ రాజగోపాల్‌ను అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఆయన సేవా తత్వం నేటి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని పలువురు పేర్కొన్నారు.

# ఏకాంతంగా ఉన్న జంటను బెదిరించి దోపిడీ

**ముగ్గురు పాత నేరస్థుల అరెస్ట్..**
**బంగారు, వెండి ఉంగరాలు స్వాధీనం**




**వరంగల్, 10 జూన్ 2026(జై భీమ్ క్రైమ్ న్యూస్)**

నిర్మానుష్య ప్రాంతంలో ఏకాంతంగా ఉన్న ఓ యువతీ యువకులను లక్ష్యంగా చేసుకుని బెదిరింపులు, బ్లాక్‌మెయిల్‌కు పాల్పడి దోపిడీ చేసిన ముగ్గురు పాత నేరస్థులను మిల్స్ కాలనీ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి బంగారు, వెండి ఉంగరాలు, మూడు సెల్‌ఫోన్లు, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం, కాజీపేట్ వైఎస్ఆర్ నగర్‌కు చెందిన బౌరి పవన్ సింగ్, బౌరి రవీందర్ సింగ్ అలియాస్ రవి, బావురి సికెందర్ సింగ్‌లు ఈ నెల 7న ఉర్సుగుట్ట-బట్టుపల్లి రోడ్డులోని ఓ నిర్మానుష్య ప్రాంతంలో మాటువేసి ఉన్నారు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన ఓ యువతీ యువకులను అడ్డగించి, వారి ఫోటోలు, వీడియోలు తీసి కుటుంబ సభ్యులకు పంపిస్తామని, మీడియాలో ప్రచారం చేస్తామని బెదిరించారు. బాధితులు డబ్బులు లేవని చెప్పడంతో యువకుడిపై దాడి చేసి, యువతి చేతికి ఉన్న బంగారు ఉంగరం, యువకుడి చేతికి ఉన్న వెండి ఉంగరాన్ని బలవంతంగా లాక్కొన్నారు. అనంతరం యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించి అక్కడి నుంచి పరారయ్యారు. దోచుకున్న ఆభరణాలను విక్రయించేందుకు వరంగల్‌కు వస్తున్న సమయంలో నమ్మదగిన సమాచారం మేరకు మిల్స్ కాలనీ పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించడంతో వారి వద్ద నుంచి ఒక బంగారు ఉంగరం, ఒక వెండి ఉంగరం, మూడు సెల్‌ఫోన్లు, పల్సర్ మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ చేసిన నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, నిర్మానుష్య ప్రాంతాల్లో ఇలాంటి దోపిడీలు, బ్లాక్‌మెయిల్ చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు

**ఆత్మీయ పలుకరింపులో అందనంత అభిమానం**
**ప్రజల మనిషి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు**
**ఆత్మీయ వేడుకలో శాలువాతో సన్మానం చేసిన డాక్టర్ బరిగెల శివ,డాక్టర్ సుగుణకర్ రాజ్**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**



బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ఆచరణలో నిలబెడుతూ,సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం నిరంతరం కృషి చేస్తున్న తెలంగాణ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఆత్మీయ వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జై భీమ్ టీవీ ఫౌండర్ ,చైర్మన్ డాక్టర్ బరిగెల శివ,డాక్టర్ సుగుణకర్ రాజ్ కలిసి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజల సమస్యల పరిష్కారానికి అంకితభావంతో పనిచేస్తూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్న నాయకుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాల సాధనలో ఆయన చేస్తున్న సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజల మధ్య ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలిచే నాయకుడిగా ఎమ్మెల్యే మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడిపాటి రాజు, సొక్కము అనిల్, మెరుగు శేఖర్, మార్క కృష్ణ, రవి తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమం అభిమానులు, కార్యకర్తల సందడి మధ్య ఘనంగా జరిగింది.అంబేద్కర్ ఆశయాల సాధనకు అంకితమైన ప్రజానాయకుడిగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మరింత కాలం ప్రజలకు సేవ చేయాలని పాల్గొన్నవారు ఆకాంక్షించారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెడుతున్న జై భీమ్





**అంబేద్కర్ ఆశయాల సాధనలో జై భీమ్ టీవీ పాత్ర అభినందనీయం**
**గొప్ప ఆశయాన్ని ఘనంగా నడిపిస్తున్నాం**
**అంబేద్కర్ ఆశయాల మెరవేర్పు ముందు ఎన్నో అవమానాలు ఎదుర్కొంటున్నాము**
**జై భీమ్ టీవీ ఫౌండర్ డాక్టర్ బరిగెల శివను ఆత్మీయంగా పలకరించిన ఎమ్మెల్యే వేముల వీరేశం**

**హైదరాబాద్(జై భీమ్ న్యూస్)**

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా సామాజిక, రాజకీయ, విద్యా, భూ హక్కుల అంశాలపై నిరంతరం పోరాటం చేస్తూ, జై భీమ్ టీవీ మరియు జై భీమ్ దినపత్రిక ద్వారా అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తున్న డాక్టర్ బరిగెల శివను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆత్మీయంగా కలుసుకుని పలకరించారు. ఈ సందర్భంగా సమాజంలో జరుగుతున్న పరిణామాలు, దళిత-బహుజనుల సమస్యలు, రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత, భూ హక్కుల ఉద్యమాలు, యువతలో అంబేద్కర్ భావజాల ప్రచారం వంటి అనేక కీలక అంశాలపై ఇరువురి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది.ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ, ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువస్తూ, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తున్న జై భీమ్ టీవీ, జై భీమ్ దినపత్రిక చేస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ చూపిన సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే విలువలను సమాజంలో బలంగా స్థాపించడంలో ప్రత్యామ్నాయ మీడియా కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ, అంబేద్కర్ ఆశయాల సాధన కోసం, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం జై భీమ్ టీవీ తన ప్రయాణాన్ని మరింత బలోపేతం చేస్తుందని తెలిపారు. ప్రజల గొంతుకగా, రాజ్యాంగ విలువల పరిరక్షకుడిగా మీడియా తన బాధ్యతను కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.ఈ ఆత్మీయ భేటీ పరస్పర గౌరవాభిమానాలకు ప్రతీకగా నిలవడమే కాకుండా, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాల సాధనకు మరింత సమన్వయంతో ముందుకు సాగాలనే సంకల్పాన్ని ప్రతిబింబించింది.

# భారతదేశానికి ప్రధానిగా మరింత సేవలు అందించాలని

**మల్లన్న ఆలయన్ని దర్శించుకున్న ప్రభాకర్**

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

ప్రధాని నరేంద్ర మోడీ అత్యదిక కాలం ప్రజల చేనుకున్న ప్రధానిగా రికార్డు సృష్టించిన సమయంలో ఆయన ఆయురారోగ్యాలతో మరింత కాలం భారతదేశానికి ప్రధానిగా సేవలు అందించాలని అయినవోలు మండల కేంద్రంలోని మల్లికార్జున స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నా ప్రభాకర్, మండల ఉపాధ్యక్షులు నరిగె రాజేష్, మండల కార్యదర్శి ఆడపు విక్రమ్, జిల్లా నాయకులు ఆదే భాస్కర్, సుదులు రవీందర్ రెడ్డి, బోల్లపల్లి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు



# ప్రజల భాగస్వామ్యంతోనే రోడ్డు ప్రమాదాల నియంత్రణ సాధ్యం: డీజీపీ అనిల్ కుమార్





**జనగామ, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

ప్రజల భాగస్వామ్యం, సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను సమర్థవంతంగా నియంత్రించగలమని తెలంగాణ ఆపరేషన్స్ డీజీపీ అనిల్ కుమార్ పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ కమిషనరేట్ పోలీసుల ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని మాంగళ్య కల్యాణ వేదికలో నిర్వహించిన "అరైవ్ అలైవ్" అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన అనంతరం డీజీపీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారు 1.73 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ప్రమాదాల కారణంగా దేశ జీడీపీలో దాదాపు మూడు శాతం మేర నష్టం వాటిల్లుతోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఏడాది 7 వేల మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మరణించారని, దీని వల్ల అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విదేశాల్లో ట్రాఫిక్ నిబంధనల అమలులో కఠినత్వం ఉండటం వల్ల ప్రమాదాలు తక్కువగా ఉంటాయని, మన దేశంలో మాత్రం నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తక్కువ జరిమానాలు విధించడం కూడా ప్రమాదాలకు ఒక కారణమని పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు. గత ఆరు నెలలుగా వరంగల్ కమిషనరేట్ పరిధిలో అమలు చేస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమం ఫలితంగా రోడ్డు ప్రమాదాలు 15 శాతం మేర తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. ఈ సందర్భంగా సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఏడాది సుమారు 900 హత్యలు నమోదవుతుండగా, రోడ్డు ప్రమాదాల్లో మాత్రం 8 వేల మందికి పైగా మరణిస్తున్నారని తెలిపారు. ఈ పరిస్థితి ప్రతి ఒక్కరిని ఆలోచింపజేయాల్సిన అంశమని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు. కార్యక్రమ ప్రాంగణంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలకు గురైన వాహనాలను ప్రదర్శనకు ఉంచి ప్రమాదాల కారణాలను అధికారులు డీజీపీకి వివరించారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్ల కలిగే ప్రమాదాలపై జాగృతి కళాబృందం, ట్రాఫిక్ పోలీసులు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన పోలీసు, ఆర్టీసీ డ్రైవర్లకు ప్రశంసాపత్రాలు అందజేయడంతో పాటు యువతకు హెల్మెట్లు, ఆటో డ్రైవర్లకు కంటి అద్దాలను పంపిణీ చేశారు. చివరగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని స్థానిక యువతతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు రాజమహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, ధార కవిత, అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ఏసీపీలు భీమ్ శర్మ, నర్సయ్య, సత్యనారాయణతో పాటు వెస్ట్ జోన్, ట్రాఫిక్ విభాగాల ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇకపై నో ఫ్రెండ్లీ పోలీసింగ్: డీజీపీ సీవీ ఆనంద్

**ప్రజలను గౌరవిస్తాం.. రౌడీలు, గుండాలకు మాత్రం ఉపేక్ష లేదు**
**తెలంగాణలో మావోయిజం అంతమైందని వెల్లడి**
**గ్రేహౌండ్స్ విభాగంలో మార్పులు.. 1700 మంది సిబ్బంది బదిలీ**
**సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి**

**ఆదిలాబాద్, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ పోలీస్ శాఖ ఇకపై "ఫ్రెండ్లీ పోలీసింగ్" పేరుతో నేరస్థుల పట్ల ఎలాంటి ఉపేక్ష చూపదని రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. ప్రజలను గౌరవించడం పోలీసుల బాధ్యత అయినప్పటికీ, రౌడీలు, గుండాలు, నేరస్థుల విషయంలో కఠినంగా వ్యవహరిస్తామని ఆయన హెచ్చరించారు. ఆదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడిన డీజీపీ, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చట్టాన్ని చేతిలోకి తీసుకునే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో ఒకప్పుడు తీవ్ర ప్రభావం చూపిన మావోయిస్టు ఉద్యమం ప్రస్తుతం పూర్తిగా అంతరించిపోయిందని డీజీపీ పేర్కొన్నారు. రాష్ట్రంలో మావోయిస్టు కార్యకలాపాలు దాదాపు లేకపోవడంతో ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా పోలీసు వ్యవస్థలో మార్పులు చేపడుతున్నామని తెలిపారు. ఇందులో భాగంగా గ్రేహౌండ్స్ విభాగంలో పునర్వ్యవస్థీకరణ చేపడుతున్నామని, ఆ విభాగంలో పనిచేస్తున్న సుమారు 1,700 మంది సిబ్బందిని ఇతర ప్రత్యేక విభాగాలు, యూనిట్లకు బదిలీ చేస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా మరియు వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని డీజీపీ తెలిపారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు పోలీసులు విద్యాసంస్థలు, ప్రజాసంఘాల సహకారంతో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. డ్రగ్స్ మాఫియాపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ఇది పోలీసు శాఖకు ప్రధాన సవాల్‌గా మారిందని డీజీపీ ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ ఫ్రాడ్లు, సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక సైబర్ బృందాలను బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి అనుమానాస్పద లింకులు, కాల్స్, సందేశాల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ అద్భుతంగా పనిచేస్తున్నారని డీజీపీ ప్రశంసించారు. నేర నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల పరిరక్షణలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో నేరాల నియంత్రణ, మత్తు పదార్థాల నిర్మూలన, సైబర్ నేరాల అరికట్టడం, ప్రజల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ పోలీసు శాఖ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని డీజీపీ సీవీ ఆనంద్ తెలిపారు.

# అంగన్‌వాడీ బిల్లుల్లో అక్రమాలు.. సీనియర్ అసిస్టెంట్‌కు ఏసీబీ సంకెళ్లు

**రూ.2.37 లక్షల ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో అరెస్ట్**



**కరీంనగర్, జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన బిల్లుల చెల్లింపుల్లో అక్రమాలకు పాల్పడి ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసిన కేసులో కరీంనగర్ ఐసీడీఎస్ కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఏసీబీ అధికారుల కథనం ప్రకారం, కరీంనగర్ ఐసీడీఎస్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగి కాంట్రాక్టర్ సమర్పించిన బిల్లులను నిబంధనలకు విరుద్ధంగా క్లియర్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై అందిన ఫిర్యాదుతో ఏసీబీ అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఐసీడీఎస్ కార్యాలయానికి సంబంధించిన రికార్డులను పరిశీలించగా ప్రభుత్వ నిధుల దుర్వినియోగానికి సంబంధించిన కీలక ఆధారాలు లభించినట్లు అధికారులు వెల్లడించారు. బిల్లులను తారుమారు చేసి యూపీఐ లావాదేవీల ద్వారా నిధులను అక్రమంగా బదిలీ చేసినట్లు విచారణలో తేలిందన్నారు. 2022 జూన్ నుంచి 2024 ఏప్రిల్ వరకు సుమారు రూ.2,37,500 ప్రభుత్వ నిధులను అక్రమంగా మళ్లించినట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి సంబంధిత సీనియర్ అసిస్టెంట్‌ను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు తెలిపారు. ఈ కేసులో మరికొందరి పాత్రపై కూడా విచారణ కొనసాగుతోందని, పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

# నర్సింహుల గూడెంలో విజయవంతంగా ప్రజాపాలన

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి పాలన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం నర్సింహుల గూడెంలో గ్రామ సర్పంచ్ పోలేపల్లి శంకర్ రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు గత 99 రోజులలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలు, గ్రామాభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఎంపిడిఓ మాట్లాడుతూ,ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత కార్యక్రమాలు, పెన్షన్ల పంపిణీ, రేషన్ సేవలు, ఉపాధి హామీ పనులు, జలయజ్ఞం పై ప్రమాణం చేయిస్తూ, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, విద్యుత్ సేవల మెరుగుదల వంటి అంశాలపై అధికార యంత్రాంగం ప్రజలకు అవగాహన కల్పించింది.ఎస్సైమాట్లాడుతూ గ్రామంలో యువత డ్రగ్స్ మత్తు పదార్థాల కానీ జోలికి వెళ్లకుండ గ్రామంలో శాంతిభద్రతలకు పరిరక్షణకు గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు.సర్పంచ్ పోలేపల్లి శంకర్ రెడ్డి మాట్లాడుతూ, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సహాయ సహకారాలతో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు అర్హులందరికీ చేరేలా గ్రామ స్థాయిలో కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రభుత్వ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఏపీఓ ఆర్డబ్ల్యూఎస్ ఏ.ఈ ఇరిగేషన్ ఏ. ఈ ,గ్రిడ్ ఏ ఈ, అగ్రికల్చర్ ఏవో విద్యుత్ శాఖ అధికారులు, గ్రామ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామ ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# గోపాల్‌పూర్ చెరువు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**పూడికతీత, రీటైనింగ్ వాల్ పనులను పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి**





**హన్మకొండ, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

గోపాల్‌పూర్ ఊర చెరువులో చేపడుతున్న పూడికతీత, రీటైనింగ్ వాల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి అధికారులను ఆదేశించారు. బుధవారం గోపాల్‌పూర్‌లోని ఊర చెరువును సందర్శించిన కలెక్టర్, అక్కడ కొనసాగుతున్న పూడికతీత, రీటైనింగ్ వాల్ పనుల పురోగతిని సాగునీటిపారుదల, మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యత, పురోగతిపై సంబంధిత శాఖల అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మాట్లాడుతూ చెరువు అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించడంలో భాగంగా చేపడుతున్న అభివృద్ధి పనుల అమలులో ఎలాంటి జాప్యం లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అభివృద్ధి పనుల వేగవంతానికి అవసరమైన చర్యలను సంబంధిత శాఖలు వెంటనే చేపట్టాలని, పనుల పురోగతిపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్ఈ రాజ్‌కుమార్, ఈఈ రవికుమార్, సాగునీటిపారుదల శాఖ ఈఈ కిరణ్‌కుమార్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.


# స్థిరాస్థి వ్యాపారి అరుణ్ కుమార్ దురాగతం

**భార్యపై అనుమానంతో కాల్పులు**

**హైదరాబాద్,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

ఓ స్థిరాస్తి వ్యాపారి అనుమానంతో భార్యను తుపాకీతో కాల్చి చంపాడు. ఈ ఘటన హైదరాబాద్ మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మారుతీనగర్‌లో నివాసం ఉంటున్న అరుణ్‌కుమార్ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. కొంతకాలంగా దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. మాట్లాడుకుందామని చెప్పి మరో వ్యక్తితో కలిసి తెల్లవారుజామున ఇంటికి వచ్చిన అరుణ్.. భార్య నిషారాణిపై కాల్పులు జరిపాడు. తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడిక్కడే మృతి చెందింది. కాల్పుల శబ్దం విన్న స్థానికులు.. పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించిన పోలీసులు.. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మొదటి భార్యకు విడాకులిచ్చిన అరుణ్ కుమార్.. ఆమె సోదరిని ప్రేమ వివాహం చేసుకున్నాడు. 3 నెలల క్రితం అంబర్‌పేటలో వాహన తనిఖీలు చేస్తుండగా.. అరుణ్‌కుమార్ తుపాకీతో పోలీసులకు చిక్కాడు. తుపాకీ సీజ్ చేయడంతో పాతబస్తీకి చెందిన స్నేహితుల ద్వారా మరో తుపాకీ కొనుగోలు చేసి దారుణానికి పాల్పడినట్టు పోలీసులు భావిస్తున్నారు.

# మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై స్పందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇసంపెల్లి క్రాంతి కుమార్



**హనుమకొండ : (జై భీమ్ న్యూస్)**

భారత రాజ్యాంగ ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన వ్యవస్థలు భా.జ.పా.కేంద్ర ప్రభుత్వ ఒత్తిళ్లకు తలొగ్గి,ప్రతిపక్ష నేతలను రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక సాంకేతిక కారణాలు, పరిపాలనా అడ్డంకులు, సంస్థాగత ఒత్తిళ్ల ద్వారా వారిని ఎన్నికల బరిలో నుంచి తప్పించే ప్రయత్నాలు ప్రజాస్వామ్యానికి మంచిది కాదని ఇసంపెల్లి క్రాంతి అన్నారు . ప్రజల తీర్పును ఎదుర్కోవడం కాకుండా, ప్రత్యర్థులను పోటీ నుంచే తొలగించడం రాజకీయ నైతికతకు విరుద్ధం. అది కేవలం ఒక వ్యక్తికి జరిగిన అన్యాయం కాదు ప్రజాస్వామ్యానికే జరిగిన అవమానం అని అన్నారు.తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అంకితభావం కలిగిన మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ తీవ్ర ఆందోళన కలిగిస్తోందని ప్రజాస్వామ్య ప్రక్రియలను బలహీనపరచడం, ప్రతిపక్ష స్వరాలను అణిచివేయడం, రాజ్యాంగ సంస్థలను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించడం దేశానికి శుభపరిణామం కాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ సత్యం, న్యాయం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడుతుంది. వ్యక్తులను అడ్డుకోవచ్చు కానీ ప్రజాస్వామ్య భావజాలాన్ని అణిచివేయలేరు. మీనాక్షి నటరాజన్ సేవా తత్వం, ప్రజల పట్ల నిబద్ధత, కాంగ్రెస్ సిద్ధాంతాల పట్ల ఆమె అంకితభావం కోట్లాది కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలుస్తూనే ఉంటుందని కాంగ్రెస్ పార్టీ ఇసంపెల్లి క్రాంతి కుమార్ అన్నారు.

# పాఠశాల ప్రారంభోత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించాలి

**ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి గిరిరాజ్ గౌడ్ ప్రత్యేక సూచనలు**

**హన్మకొండ, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**



కొత్త విద్యా సంవత్సరం నేపథ్యంలో జూన్ 15న పాఠశాలలు పునఃప్రారంభం కానున్న సందర్భంగా హనుమకొండ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, స్థానిక సంస్థలు, ఎయిడెడ్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ పలు కీలక సూచనలు జారీ చేశారు. పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమాలను విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఆహ్వానకరమైన వాతావరణం కల్పిస్తూ పాఠశాల ప్రారంభ రోజున ఘన స్వాగతం పలకాలని సూచించారు. పాఠశాల ప్రాంగణం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి సదుపాయాలు పూర్తిగా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆవరణలో పెరిగిన కలుపు మొక్కలను తొలగించి విద్యార్థులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అన్ని తరగతి గదుల్లో బెంచీలు, బ్లాక్‌బోర్డులు, విద్యుత్ సౌకర్యాలు, ఫ్యాన్లు తదితర మౌలిక వసతులను పరిశీలించి అవసరమైన మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, ఇతర విద్యా సామగ్రి పంపిణీకి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పాఠశాల ఆవరణలో ఎటువంటి ప్రమాదకర పరిస్థితులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం అమలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, విద్యా నాణ్యత అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎల్.వి. గిరిరాజ్ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# లేఔట్ అప్రూవల్ కమిటీ సమావేశం నిర్వహణ

**లేఔట్ల అభివృద్ధి పనులు నిబంధనలకు అనుగుణంగా ఉండాలి**

**జిల్లా కలెక్టర్లు సత్య శారద, చాహత్ బాజ్ పాయ్**




**వరంగల్, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం లేఔట్ అప్రూవల్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయి హాజరై జిల్లాలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన లేఔట్ ప్రతిపాదనలు, అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులు, మౌలిక సదుపాయాల కల్పన, నిబంధనల అమలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్లు మాట్లాడుతూ లేఔట్ల అభివృద్ధి పనులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందే విధంగా ప్రణాళికాబద్ధంగా లేఔట్ల అభివృద్ధి పనులు చేపట్టాలని ఆదేశించారు. అనుమతుల ప్రక్రియలో పారదర్శకత పాటించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి పనుల అమలులో సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి. సంధ్యారాణి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) వై.వి. గణేష్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, సిటీ ప్లానర్ రవీంద్రారెడ్డి, ఇరిగేషన్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, ల్యాండ్ సర్వే శాఖల అధికారులు, డీటీసీపీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12న కేజీబీవీ సక్సెస్ మీట్ కమ్ అడ్మిషన్ మేళా

**జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్**




**హన్మకొండ, 10 జూన్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీలు), జడ్పీ, ప్రభుత్వ, మోడల్ పాఠశాలల్లో 2025--26 విద్యా సంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన బాలికలు, వారి తల్లిదండ్రుల కోసం "కేజీబీవీ సక్సెస్ మీట్ కమ్ అడ్మిషన్ మేళా"ను ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్.వి. గిరిరాజు గౌడ్ తెలిపారు. శాయంపేట కేజీబీవీలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ కార్యక్రమం జరగనుంది. కేజీబీవీలలో అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య, ఉచిత వసతి, పౌష్టికాహారం, ఆరోగ్య సంరక్షణ, భద్రతా ఏర్పాట్లు, విద్యార్థినుల సమగ్రాభివృద్ధికి కల్పిస్తున్న అవకాశాలపై అవగాహన కల్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే కేజీబీవీలలో విద్యనభ్యసించి వివిధ రంగాల్లో విజయాలు సాధించిన పూర్వ విద్యార్థినుల విజయగాథలను విద్యార్థినులు, తల్లిదండ్రులకు పరిచయం చేయనున్నట్లు తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో హాజరై కేజీబీవీల ప్రత్యేకతలను తెలుసుకొని ఇంటర్మీడియట్ ప్రవేశాల అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈఓ కోరారు.

# ఎన్‌డిఎ భేటీలో ప్రధాని మోడీకి అభినందనలు

**వివిధ రాష్ట్రాల సిఎంలు, డిప్యూటీలు హాజరు**

**న్యూఢిల్లీ,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎన్డీయే నేతల పెద్దఎత్తున అభినందలు తెలిపారు. నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం 12 ఏళ్ల పాలన పూర్తి చేసుకోవడం, సుదీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన రికార్డును మోదీ సొంత చేసుకున్న నేపథ్యంలో ఎన్డీయే నేతల సమావేశం బుధవారంనాడిక్కడ భారత్ మండపంలో జరిగింది. ప్రధాన మంత్రి అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో 22 ఎన్‌డీఏ పాలిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రులు, ఎన్‌డీఏ భాగస్వామ్యపక్షాల నేతలు, బీజేపీ సీనియర్ నేతలు పాల్గొన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 1964 మే 27న తుదిశ్వాస విడిచేంత వరకూ 4,398 రోజులపాటు నిరంతరాయంగా ఆ పదవిలో కొనసాగారు. ఆ రికార్డును మోదీ అధిగమించారు. 2014 మే 26న ప్రధాని పగ్గాలు చేపట్టిన ఆయన బుధవారంతో ఆ పదవిలో నిరాటంకంగా 4,399 రోజులు పూర్తిచేసుకున్నారు. తద్వారా దీర్ఘకాలం ప్రధానిగా కొనసాగిన అరుదైన రికార్డును సొంతం చేసుకునున్నారు.

# జనసేన పుట్టిందే తెలంగాణ గడ్డమీద

**అక్కడి కి రావద్దంటే..మీ జాగీరా అనడంలో తప్పేముంది**

**ఉత్తర,దక్షిణాది విభేదాలు దేశానికి ప్రమాదకరం**

**మీడియాతో డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్**

**న్యూఢిల్లీ,జూన్ 10 (జై భీమ్ న్యూస్) :**

జనసేన పార్టీ పెట్టిందే తెలంగాణలో అని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తమ పార్టీకి లీడర్స్ ఉన్నారని.. కేడర్ ఉందని పేర్కొన్నారు. బుధవారం ఢిల్లీ వేదికగా నేషనల్ మీడియాతో పవన్ కల్యాణ్ మాట్లాడారు. తెలంగాణలో లక్షన్నర మంది సభ్యత్వం జనసేనకు ఉందని ప్రస్తావించారు. వాళ్లు ఉత్సాహంగా ఉన్నప్పుడు.. వారి కోసం పనిచేయొద్దా? అని ప్రశ్నించారు. కర్ణాటక, తమిళనాడులో ఉన్నవారి కోసం ఏమైనా చేయాలి కదా అని చెప్పుకొచ్చారు. తెలంగాణ రాష్ట్ర విభజనకు కాదని.. విభజన జరిగిన తీరుకు తాను వ్యతిరేకమని స్పష్టం చేశారు. తెలంగాణలోకి తనను రావొద్దనడం తన ప్రాథమిక హక్కుకి భంగం కలిగించినట్లేనని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ ఏనాడూ ఇలా మాట్లాడలేదని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే ప్రాంతీయ విద్వేషాలు మొదలయ్యాయని విమర్శించారు. '13 నెలలుగా నన్ను పర్సనల్‌గా టార్గెట్ చేస్తే.. తెలంగాణ మీ అయ్య జాగీరా అని అనడం తప్పా?' అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. ఇకపోతే ఉత్తరాది, దక్షిణాది అనే భావన సరికాదని, అలా విభజన రేఖ గీయకూడదని పవన్ కల్యాణ్ అన్నారు. ఈ భావన పెరిగితే దేశానికి ప్రమాదకరమని చెప్పారు. సమస్యలుంటే ఎక్కడైనా వాటిపై మాట్లాడొచ్చన్నారు. సీఎం హోదాలో ఉన్నవారు ఉత్తర, దక్షిణ ప్రాంతాలంటూ మాట్లాడకూడదని హితవు పలికారు. విభజనవాదం దేశానికి మంచిది కాదు. 570కి పైగా సంస్థానాలను కష్టపడి విలీనం చేస్తే దేశం ఇలా ఉంది. నేను హైదరాబాద్ రాకూడదని కొందరు నేతలు అన్నారు. అలా అయితే, రాహుల్ గాంధీకి దక్షిణాదితో సంబంధం లేదని చెప్పాల్సి ఉంటుంది. రాజకీయాలు మారాలని, ప్రాంతీయ వివక్ష, విధ్వంసకర ధోరణి ఉండకూడదని యువత కోరుకుంటోంది. చెప్పే మాటల్లో అర్థం, హేతుబద్ధత ఉండే నాయకులే యువతకు కావాలి. తమ సమస్యలు తెలుసుకొని, పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. తెలంగాణ అభివృద్ధి కావాలని కోరుకుంటున్నా. అక్కడ పోటీ చేయాలని మా పార్టీ నేతలు కోరారు. నేనెప్పుడు, ఎక్కడికి వెళ్లాలో ఇతర వ్యక్తులు చెప్పలేరు. ఈ దేశం నాది.. ఎక్కడికైనా వెళ్లవచ్చనే ఉద్దేశంతోనే జాగీర్ అనే పదం వాడా. రాష్ట్ర విభజనకు నేనెప్పుడూ వ్యతిరేకం కాదు.. చేసిన తీరునే వ్యతిరేకించా'అని పవన్ తెలిపారు.వీబీ-జీ రామ్ జీ పథకం కింద ఏపీకి కేంద్రం రూ.7,707.21 కోట్లు కేటాయించడంపై పవన్ కల్యాణ్ సంతోషం వ్యక్తం చేశారు. దేశంలోనే మూడో అత్యధిక కేటాయింపును ఏపీ దక్కించుకుందన్నారు. ఉపాధి పనుల్లో పారదర్శకతతో పాటు సమర్థవంతమైన నిర్వహణకు ఇది నిదర్శనంగా అభివర్ణించారు. కేంద్రం ఇస్తున్న నిధులు గ్రామాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేస్తాయని, ప్రజల జీవనోపాధిని మెరుగుపరుస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు.



# దర్శక దిగ్గజం భారతీరాజ కన్నుమూత

**తమిళ చిత్రపరిశ్రమ దిగ్భ్రాంతి**

**చెన్నై,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

తమిళ చలనచిత్ర చరిత్రలో గ్రామీణ కథలకు సరికొత్త దిశను చూపి, వెండితెరపై పల్లెటూరి అందాలను అత్యంత అద్భుతంగా ఆవిష్కరించిన సినీ దిగ్గజం, 'దర్శక ఇమయం' భారతీరాజా కన్నుమూశారు. గత కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన సోమవారం తుదిశ్వాస విడిచారు. నాలుగు దశాబ్దాలకు పైగా సాగిన తన సినీ ప్రస్థానంలో భారతీయ సినిమా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే అద్భుత చిత్రాలను అందించి, ప్రేక్షకులను అలరించిన ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటును మిగిల్చింది. 1941 జూలై 17న తమిళనాడులోని తేని జిల్లా అల్లినగరంలో జన్మించిన భారతీరాజా, 1977లో విడుదలైన 16 వయతినిలే' చిత్రంతో దర్శకుడిగా అరంగేట్రం చేసి అప్పట్లోనే పెద్ద సంచలనం సృష్టించారు. అప్పటివరకు స్టూడియోలకే పరిమితమైన సినిమాలను అవుట్‌డోర్‌కు తీసుకొచ్చి, తమిళ సినిమాల్లో గ్రామీణ జీవన విధానాన్ని , అక్కడి సహజత్వాన్ని కళ్లకు కట్టినట్లు చూపించి ప్రత్యేక గుర్తింపు పొందారు. అందుకే ఆయనను అభిమానులు, పరిశ్రమ వర్గాలు ఎంతో గౌరవంగా 'దర్శక ఇమయం' అని పిలుచుకుంటారు. ఆయన కెరీర్‌లో సిగప్పు రోజక్కల్, కిజక్కే పోగుం రైల్, అలైగల్ ఓయ్వతి÷-లలై, ముదల్ మరియాద్రై, కరుత్తమ్మ వంటి ఎన్నో క్లాసిక్ చిత్రాలను తెరకెక్కించారు. ఆయన మృతికి సినీ, రాజకీయ పరిశ్రమకు చెందిన పలువురు సంతాపం తెలిపారు. సిఎం విజయ్ నివాళి అర్పించారు.

# భారతీరాజా మృతికి చంద్రబాబు సంతాపం

**అమరావతి,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

భారతీరాజా మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. భారతీరాజా మృతిపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. 'భారతీరాజా మరణం బాధాకరం. తెలుగు, తమిళ చిత్ర పరిశ్రమలకు ఆయన చిరస్మరణీయ చిత్రాలు అందించారు. భారతీయ సినీ రంగానికి ఆయన మరణం తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను' అని చంద్రబాబు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# భారతీరాజా భౌతిక కాయం వద్ద సిఎం విజయ్ నివాళి

## అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలకు ఆదేశం

**చెన్నై,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

దిగ్గజ చలనచిత్ర దర్శకుడు భారతీరాజాకు సిఎం విజయ్ నివాళి అర్పించారు. భారతీరాజా నివాసానికి వెళ్లిన సిఎం ఆయన భౌతికకాయం వద్ద పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తమిళ చిత్ర పరిశ్రమకు చేసిన సేవలను గుర్తు చేశారు. అంత్యక్రియలను ప్రభుత్వ అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు తమిళనాడు ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ ప్రకటించారు. తమిళ చలనచిత్ర పరిశ్రమకు ఆయన చేసిన అసమాన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. అంతకుముందు, తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ వ్యవస్థాపకుడు, దిగ్గజ దర్శకుడైన భారతీరాజా తుది వీడ్కోలుకు ప్రభుత్వ అధికారిక లాంఛనాలను కల్పించాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేసింది. అసోసియేషన్ అభ్యర్థనకు స్పందించిన సీఎం విజయ్, ప్రభుత్వ గౌరవ వందనంతో ఆయన అంత్యక్రియలు జరుగుతాయని వెల్లడించారు. ఈ సందర్భంగా తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ ఒక పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, భారతీయ చలనచిత్ర రంగంలో అత్యంత ప్రభావవంతమైన, విప్లవాత్మకమైన మార్పులు తెచ్చిన మహోన్నత వ్యక్తి భారతీరాజా అని కొనియాడింది. కేంద్ర ప్రభుత్వం నుంచి అందుకున్న ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' (2004) పురస్కారంతో పాటు 6 జాతీయ చలనచిత్ర అవార్డులు, 6 తమిళనాడు రాష్ట్ర చలనచిత్ర అవార్డులను మరియు మరెన్నో ప్రశంసలను ఆయన అందుకున్నారని గుర్తుచేసింది. భారతీయ సినిమాకు ఆయన అందించిన సహకారం అసమానమైనదని, ఒక దర్శకుడిగా ఎన్నో కాలాతీత క్లాసిక్ చిత్రాలను సృష్టించడమే కాకుండా, నటుడిగానూ తన అద్భుత నటనతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారని ప్రశంసించింది. 2020లో పలువురు నిర్మాతలతో కలిసి భారతీరాజా 'తమిళ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్' ను స్థాపించారని, ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వంలో ఈ అసోసియేషన్ స్థిరంగా వృద్ధి చెంది ప్రస్తుతం 400 మందికి పైగా క్రియాశీల నిర్మాతలకు ప్రాతినిధ్యం వహిస్తోందని సంస్థ తెలిపింది. నిర్మాతలు, దర్శకులు, నటుల సంక్షేమం కోసం మరియు తమిళ సినిమా సమగ్ర అభివృద్ధి కోసం ఆయన ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేశారని, అసోసియేషన్ చేపట్టే ప్రతి కార్యక్రమానికి ఆయన నిరంతరం మద్దతుగా నిలిచారని ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ తమ ప్రకటనలో కృతజ్ఞతాపూర్వకంగా స్మరించుకుంది.

# ఫ్రెండ్లీ పోలీసింగ్ సాధారణ ప్రజలకు మాత్రమే

**రౌడీలు, గూండాల పట్ల కఠినంగానే వ్యవహరిస్తాం**

**గంజాయి సాగు చేస్తే రైతు సంక్షేమ పథకాలు నిలుపుదల**

**సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన పెంచుతున్నాం**

**రాష్ట్ర డిజిపి సివి ఆనంద్ స్పష్టీకరణ**

**ఆదిలాబాద్, జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో పోలీసింగ్ విధానంలో కీలక మార్పులకు సంకేతాలు ఇస్తూ డీజీపీ సీవీ ఆనంద్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై 'ఫ్రెండ్లీ పోలీసింగ్' అనే పేరుతో నేరస్తుల పట్ల సానుభూతి ఉండదని, ప్రజలను గౌరవిస్తాం.. కానీ రౌడీలు, గుండాలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మావోయిజం పూర్తిగా అంతమైందన్నారు. ఈ నేపథ్యంలో గ్రేహౌండ్స్ విభాగాన్ని పునర్వ్యవస్థీకరించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. గ్రేహౌండ్స్‌లో పనిచేస్తున్న సిబ్బందిని కొత్త విభాగాలకు బదిలీ చేస్తూ, వారి సేవలను ఇతర కీలక రంగాల్లో వినియోగించనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రానికి గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణా పెద్ద సవాల్‌గా మారిందని డీజీపీ పేర్కొన్నారు. వాటి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. డ్రగ్స్ ముఠాలపై నిరంతర నిఘా కొనసాగుతుందని, నేరస్తులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భూపాలపల్లి, ఏటూరు నాగారం, నర్సంపేట, ఆదిలాబాద్ తదితర అటవీ ప్రాంతాల్లో గంజాయి సాగు ఉందని ప్రస్తావించారు. గంజాయి సాగు చేస్తున్న రైతులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవని, రైతుబంధు కూడా నిలిపి వేస్తున్నామని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.అదేవిధంగా సైబర్ నేరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయని, సైబర్ క్రైమ్ ఇప్పుడు పోలీసు శాఖకు ప్రధాన సవాల్‌గా మారిందని తెలిపారు. ప్రజల్లో అవగాహన పెంచడంతో పాటు, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి సైబర్ నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆదిలాబాద్ జిల్లా పోలీసులు అద్భుతంగా పనిచేస్తున్నారని డీజీపీ ప్రశంసించారు. మారుతున్న నేరాల స్వరూపానికి అనుగుణంగా పోలీసు వ్యవస్థ సైతం మారాల్సిన అవసరం ఉందని, ప్రజల భద్రతే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఇక, ప్రజలకు భరోసా ఇచ్చే పోలీసింగ్ కొనసాగుతుంది. కానీ చట్టాన్ని చేతిలోకి తీసుకునే రౌడీలు, గూండాలకు మాత్రం కఠినమైన పోలీసింగ్ తప్పదనే విషయం గుర్తుంచుకోవాలని డీజీపీ సీవీ ఆనంద్ హెచ్చరించారు. పోలీసుస్టేషన్‌కు వచ్చిన బాధితులతో ఫ్రెండ్లీగా ఉంటామని వ్యాఖ్యానించారు. రౌడీషీటర్లు, తదితర నేరస్తుల విషయంలో కఠినంగానే ఉంటామని హెచ్చరించారు. ప్రజలకు ఇబ్బంది పెట్టే ఎవరినీ కూడా వదలబోమని స్పష్టం చేశారు. తెలంగాణలో నక్సలైట్ల సమస్య లేదని తెలిపారు. దేశవ్యాప్తంగా ఏడాది కాలంలో రోడ్డుప్రమాదాల్లో..1.70 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారని డీజీపీ చెప్పుకొచ్చారు. ద్విచక్రవాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్‌పై ప్రజలు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. మైనర్ల డ్రైవింగ్.. దేశంలో పెద్ద సమస్యగా మారిందని తెలిపారు. తల్లిదండ్రులు వారికి వాహనాలు కొనిస్తున్నారని.. అందువల్లే ఇబ్బందులు వస్తున్నాయని వివరించారు. అన్నీ సమస్యలు పోలీసులతోనే పరిష్కారం కావని... ప్రజల సహకారం చాలా అవసరమని చెప్పుకొచ్చారు.

# భద్రతా లోపాల వల్లే స్టీల్ ప్లాంట్ ప్రమాదం





**కార్మికులను తగ్గించడంతో పెరిగిన పనిభారం**
**బాధిత కుటుంబాలకు జగన్ పరామర్శ**
**ప్రభుత్వం నిర్లక్ష్యంపై మండిపాటు**

**విశాఖపట్టణం,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

స్టీల్ ఫ్యాక్టరీలో ఇటీవల జరిగిన ప్రమాదానికి రా మెటీరియల్ లోపాలు, భద్రతా ప్రమాణాలు పాటించక పోవడమే కారణమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అన్నారు. బుధవారం విశాఖను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. లిక్విడ్ స్టీల్ బ్లాస్ట్ కావడం వల్ల ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. ఇలాంటి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానవత్వంతో వ్యవహరించాలని సూచించారు. 14 నెలల క్రితం స్టీల్ ఎ÷-లాంట్‌లో ప్రాణాలు కోల్పోయిన మాస్టర్ టెక్నీషియన్ పెంటయ్య కుటుంబానికి ఇప్పటికీ పరిహారం అందలేదని జగన్ ఆరోపించారు. పరిహారం గురించి అడిగితే ఫైలు పోయిందని సమాధానం ఇచ్చారని విమర్శించారు. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఇటీవల జరిగిన ప్రమాదం నేపథ్యంలో జగన్‌మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. స్టీల్ ప్లాంట్ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ప్రశ్నించిన ఆయన, బాధిత కుటుంబాలకు తక్షణమే కోటి రూపాయల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో అసెంబ్లీలో తీర్మానం చేసిన విషయాన్ని జగన్ గుర్తుచేశారు. ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్రానికి రెండు లేఖలు కూడా రాశామని అన్నారు. ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు, కార్మికుల పక్షాన నిలిచింది వైసీపీ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. విశాఖలో జరిగిన బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కూడా ఈ అంశంపై గట్టిగా కోరినట్లు వెల్లడించారు. స్టీల్ ప్లాంట్‌లో గత రెండేళ్లలో ఉద్యోగుల సంఖ్య భారీగా తగ్గిపోయిందని జగన్ ఆరోపించారు. ఒకప్పుడు 28 వేల మంది ఉద్యోగులు ఉండగా, ప్రస్తుతం సుమారు 10,500 మందిని తొలగించారని చెప్పారు. ప్రస్తుతం కాంట్రాక్ట్, రెగ్యులర్ కార్మికులు మాత్రమే మిగిలి ఉన్నారని పేర్కొన్నారు. స్టీల్ ఎ÷-లాంట్‌కు రూ.11,440 కోట్ల ప్యాకేజీ ఇచ్చామని కూటమి ప్రభుత్వ నేతలు చెబుతున్నారని, అయితే ఆ నిధులను స్వచ్ఛంద పదవీ విరమణ (÷ఎఖా), బ్యాంకు రుణాల చెల్లింపులకే వినియోగించారని విమర్శించారు. ప్లాంట్ నిర్వహణ, భద్రతా చర్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఎల్జీ పాలిమర్స్ ప్రమాద బాధితులకు తమ ప్రభుత్వం కోటి రూపాయల పరిహారం ఇచ్చిందని గుర్తు చేసిన జగన్, అదే తరహాలో స్టీల్ ఎ÷-లాంట్ ప్రమాద బాధిత కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. అలాగే స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూటమి ప్రభుత్వం కూడా అసెంబ్లీలో తీర్మానం చేయాలని జగన్ కోరారు. ప్రస్తుతం బాధిత కుటుంబాలు కొంత ఓపిక పట్టాలని, ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే కోటి రూపాయల పరిహారం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం జగన్ గాజువాకలోని కిమ్స్ ఐకాన్ ఆసుపత్రికి బయలుదేరారు.

# నిర్ణీత వ్యవధిలో విద్యుత్ ప్రాజెక్టుల పూర్తి

**విద్యుత్ అంతరాయాలు లేకుండా చూడాలి**
**అధికారులను ఆదేశించిన మంత్రి గొట్టిపాటి**

**అమరావతి,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల నిర్మాణాలను నిర్ణీత కాల వ్యవధి లోపు పూర్తి చేయాలని ఉన్నతాధికారులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆదేశించారు. బుధవారం అమరావతిలో విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న సబ్‌స్టేషన్ల పురోగతిపై మంత్రి ఆరా తీశారు. విద్యుత్ అంతరాయాలు, లో ఓల్టేజ్ సమస్యలు రాకుండా సమన్వయం చేసుకుంటూ పని చేయాలని అధికారులకు సూచించారు. ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రత్యామ్నాయ మార్గాలలో సరఫరాను పునరుద్ధరించాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. విద్యుత్ అంతరాయ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులు ఇబ్బంది పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భూగర్భ కేబులింగ్ వ్యవస్థతో భవిష్యత్తులో అత్యవసర సర్వీసులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రముఖ దేవాలయాల్లో విద్యుత్ అంతరాయాలు తలెత్తినప్పుడు.. తక్షణ పునరుద్ధరణకు గల అవకాశాలపై ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో మంత్రి గొట్టిపాటి చర్చించారు. ఈ సమీక్షకు ట్రాన్స్ కో జేఎండీ, సీపీడీసీఎల్ సీఎండీ, డైరెక్టర్లు హాజరయ్యారు.

# అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్

**కేంద్ర కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండేలా నిర్మాణాలు**
**రూ.2,500 కోట్లతో ఐదు ఎకరాల్లో నిర్మాణానికి అనుమతి**
**17 ఎకరాల్లో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెసిడెన్షియల్ కాంప్లెక్స్**
**కేంద్ర కేబినేట్ నిర్ణయం తీసుకుందున్న మంత్రి పెమ్మసాని**

**న్యూఢిల్లీ, జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ వెల్లడించిన వివరాల ప్రకారం, అమరావతిలో రూ.2,500 కోట్ల విలువైన సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టుకు కేంద్రం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు అమరావతి నిర్మాణానికి మరింత ఊతమివ్వనుంది. ప్రణాళిక ప్రకారం 5 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 23 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంతో అత్యాధునిక ఆఫీస్ కాంప్లెక్స్‌ను నిర్మించనున్నారు. ఇందులో రెండు భారీ టవర్లను ఏర్పాటు చేసి వివిధ ప్రభుత్వ కార్యాలయాలను ఒకేచోట అందుబాటులోకి తీసుకుని రానున్నారు. అలాగే 1,800 కార్లకు పార్కింగ్ సదుపాయాన్ని కల్పించేలా ఆధునిక మౌలిక వసతులతో ఈ కార్యాలయ సముదాయాన్ని అభివృద్ధి చేయనున్నారు. ఇదే ప్రాజెక్టులో భాగంగా రూ.1,234 కోట్ల వ్యయంతో 17 ఎకరాల విస్తీర్ణంలో రెసిడెన్షియల్ కాంప్లెక్స్‌ను కూడా నిర్మించనున్నారు. 11 టవర్లలో మొత్తం 1,568 నివాస క్వార్టర్లను ఏర్పాటు చేయనున్నట్లు పెమ్మసాని వెల్లడించారు. గ్రీన్ ఎనర్జీ వినియోగం, కమ్యూనిటీ హాల్స్, ఆధునిక సదుపాయాలతో కూడిన గేటెడ్ కమ్యూనిటీగా ఈ నివాస సముదాయాన్ని అభివృద్ధి చేయనున్నారు. 2018లో తొలిసారిగా ప్రతిపాదించబడిన ఈ ప్రాజెక్టు పలు కారణాలతో ముందుకు సాగకపోయినా, 2024 తర్వాత వేగం పుంజుకుని ప్రస్తుతం ఆమోద దశకు చేరుకుంది. కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ, కేంద్ర ఆర్థిక శాఖల సమన్వయంతో ఈ ప్రాజెక్టుకు అనుమతులు లభించినట్లు సమాచారం. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకారం వల్లే ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు సాధ్యమైందని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే అమరావతిలో పరిపాలనా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు రాజధాని అభివృద్ధికి కొత్త ఊపు లభించనుందని ఆయన అభిప్రాయపడ్డారు. బుధవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీ అధ్యక్షతన కేంద్ర మంత్రి మండలి సమావేశమైంది. ఈ సమావేశంలో రాజధాని అమరావతిలో సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ఆమోదం తెలిపింది. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ స్పందించారు. అమరావతిలో రూ.2,500 కోట్ల విలువైన సెంట్రల్ సెక్రటేరియట్ ప్రాజెక్టుకు ఆమోద ముద్ర పడిందని వివరించారు.

# చిత్రపరిశ్రమ గొప్ప దర్శకుడిని కోల్పోయింది

**నటి ఖుష్బూ సుందర్ భావోద్వేగ పోస్ట్**

**చెన్నై,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

లెజెండరీ దర్శకుడు భారతీరాజా మరణ వార్తతో దక్షిణాది సినీ పరిశ్రమలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆయన మరణ వార్త తెలిసిన వెంటనే సినీ ప్రముఖులు, అభిమానులు సోషల్ మీడియా వేదికగా నివాళులు అర్పిస్తున్నారు. భారతీరాజాతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ భావోద్వేగ సందేశాలు పంచుకుంటున్నారు. ఈ క్రమంలో సీనియర్ నటి కుష్బూ చేసిన సోషల్ మీడియా పోస్ట్ ప్రత్యేకంగా ఆకట్టుకుంటోంది. భారతీరాజా మరణం తనను తీవ్ర దిగ్భ్రాం÷-రతికి గురి చేసిందని ఆమె పేర్కొన్నారు. తమిళ సినీ పరిశ్రమ ఒక గొప్ప దర్శకుడిని కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తన పోస్ట్‌లో కుష్బూ మాట్లాడుతూ.. మనందరికీ ఎంతో ఇష్టమైన దర్శకుడు భారతీరాజా ఇక లేరనే వార్త నమ్మలేకపోతున్నాను. ఆయన మరణం తమిళ సినీ పరిశ్రమకు తీరని లోటు. ఆయన రూపొందించిన సినిమాలు ఒక ప్రమాణంగా నిలిచాయి. భవిష్యత్తులో వచ్చే తరాల దర్శకులకు, సినిమా ప్రేమికులకు ఆయన చిత్రాలు ఒక మార్గదర్శకంగా నిలుస్తాయి' అని పేర్కొన్నారు. భారతీరాజాతో తనకు ఉన్న ఓ మధుర జ్ఞాపకాన్ని కూడా కుష్బూ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. నన్ను రెండు జడలతో చూపిస్తూ ఒక అందమైన సినిమా చేయాలని ఆయన ఎప్పుడూ చెప్పేవారు. ఆ ప్రాజెక్ట్ గురించి చాలాసార్లు మాట్లాడేవారు. కానీ ఇప్పుడు ఆ కల ఇక ఎప్పటికీ నెరవేరని కలగానే మిగిలిపోయింది అంటూ భావోద్వేగానికి గురయ్యారు. కుష్బూ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అభిమానులు కూడా ఆమె పోస్ట్‌కు స్పందిస్తూ భారతీరాజా గురించి తమ జ్ఞాపకాలను పంచుకుంటున్నారు. గ్రామీణ నేపథ్య కథలకు కొత్త అర్థం చెప్పిన దర్శకుడిగా భారతీరాజా ప్రత్యేక గుర్తింపు పొందారు. ప్రేమ, కుటుంబ బంధాలు, మానవ సంబంధాలను అత్యంత సహజంగా వెండితెరపై ఆవిష్కరించిన ఆయన చిత్రాలు తరతరాల ప్రేక్షకులను అలరిస్తూనే ఉన్నాయి. భారతీరాజా మరణంతో ఒక గొప్ప దర్శకుడి యుగానికి ముగింపు పలికినట్లైందని సినీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆయన సృష్టించిన పాత్రలు, తెరకెక్కించిన కథలు, తెలుగు-తమిళ సినీ పరిశ్రమలకు అందించిన సేవలు ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అభిమానులు పేర్కొంటున్నారు.

# భారతీరాజా మృతి తీరని లోటు

**ఆయన దర్శకత్వంలో నటించడం గొప్ప అనుభూతి**
**నివాళి అర్పించిన మెగాస్టార్ చిరంజీవి**

**హైదరాబాద్,జూన్ 10 (జై భీమ్ న్యూస్) :**

విలక్షణ కథాంశాలతో యావత్ దేశాన్ని మెప్పించిన ఈ 'దర్శక శిఖరం' భారతీరాజా మరణవార్తతో అటు కోలీవుడ్, ఇటు టాలీవుడ్ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యాయి. ఆయన భౌతికకాయానికి నివాళులర్పించేందుకు సినీ ప్రముఖులు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ విషాద సమయంలో మెగాస్టార్ చిరంజీవి సామాజిక మాధ్యమాల ద్వారా స్పందిస్తూ అత్యంత ఎమోషనల్ అయ్యారు. భారతీయ చలనచిత్ర రంగం ఇవాళ ఒక అసాధారణ కథకుడిని కోల్పోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెటూరి మట్టి పరిమళాలను, అచ్చమైన మానవ సంబంధాల సున్నితత్వాన్ని, అమాయకత్వంతో కూడిన ప్రేమను, సామాన్యుల జీవితాల్లోని భావోద్వేగాలను వెండితెరపై అద్భుతమైన కావ్యాలుగా మలిచిన ఘనత భారతీరాజా గారికే దక్కుతుందని చిరంజీవి కొనియాడారు. ఆయన సృష్టించిన చిత్రాలు కేవలం ప్రేక్షకులను అలరించడమే కాకుండా, రాబోయే ఎన్నో తరాల యువ దర్శకులకు దిక్సూచిలా, స్ఫూర్తిప్రదాతగా నిలిచాయని పేర్కొన్నారు. ముఖ్యంగా 1987లో భారతీరాజా గారి దర్శకత్వంలో వచ్చిన క్లాసిక్ ఎమోషనల్ డ్రామా 'ఆరాధన' చిత్రంలో తామిద్దరం కలిసి పనిచేసిన మధుర జ్ఞాపకాలను చిరంజీవి ఈ సందర్భంగా నెమరువేసుకున్నారు. ఆ సినిమాలో తాను పోషించిన 'పులిరాజు' అనే వైవిధ్యమైన పాత్ర తన కెరీర్‌లో ఎప్పటికీ ప్రత్యేకమని, అటువంటి గొప్ప పాత్రను తనతో చేయించిన అదృష్టం ఆ దర్శకేంద్రుడి వల్లే దక్కిందని చెప్పారు. షూటింగ్ సమయంలో సినిమా పట్ల భారతీరాజా గారికి ఉన్న ప్యాషన్, ఆయన చూపించిన అంకితభావం, అంత పెద్ద దర్శకుడైనా ఆయనలో ఉన్న నిరాడంబరత్వం తన మనసుపై ఎనలేని ముద్ర వేశాయని మెగాస్టార్ గుర్తుచేసుకున్నారు. భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలు అమూల్యమైనవని, ఆయన భౌతికంగా మనల్ని విడిచివెళ్లినా ఆయన చిత్రాల ద్వారా ఎప్పటికీ చిరస్మరణీయంగానే ఉంటారని పేర్కొంటూ, శోకతప్త కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# తనదైన ముద్ర వేసిన దర్శకుడు భారతీరాజా

**ఎక్స్ వేదికగా నివాళి అర్పించిన పవన్ కళ్యాణ్**

**అమరావతి,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

ప్రముఖ దర్శకులు భారతీరాజా మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం ప్రకటించారు. భారతీరాజా మృతిపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందించారు. తమిళ, తెలుగు చిత్రాలపై భారతీరాజా తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ఆయన తెలుగులో దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' ఇప్పటికీ చూడదగ్గ విధంగా ఉంటుందన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలను భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు పవన్ తెలిపారు. 'ప్రముఖ దర్శకులు భారతీరాజా కన్నుమూశారని తెలిసి చింతించాను. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను. తమిళ, తెలుగు చిత్రాలపై భారతీరాజా తనదైన ముద్ర వేశారు. గ్రామీణ నేపథ్యం, పల్లె ప్రజల జీవనం, ప్రేమానుబంధాలను, టీనేజర్స్‌కు ఉండే ఆకర్షణలు లాంటివి చూపించడంలో ఆయన శైలి ప్రత్యేకమైనది. ఆయన తెలుగులో దర్శకత్వం వహించిన 'సీతాకోకచిలుక' ఇప్పటికీ చూడదగ్గ విధంగా ఉంటుంది. ఆ చిత్రంలోని పాటలు, సన్నివేశాలు ప్రేక్షకులను మెప్పించాయి. అన్నయ్య చిరంజీవితో 'ఆరాధన' చిత్రం రూపొందించారు. అందులో 'అరె ఏమైంది...' అనే పాట ఎంతో ప్రాచుర్యం పొందింది. సున్నితమైన ప్రేమ, సెంటిమెంట్ కథలే కాకుండా 'ఎర్ర గులాబీలు', 'టిక్ టిక్ టిక్' లాంటి థ్రిల్లర్స్‌తోను ప్రేక్షకులను మెప్పించారు. అలాంటి గొప్ప సృజనాత్మక దర్శకుడిని కోల్పోవడం భారతీయ చలనచిత్ర పరిశ్రమకు తీరని లోటు. భారతీరాజా మరణం పట్ల తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులు, అభిమానులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను' అంటూ ఎక్స్‌లో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

# బిఆర్ఎస్ నేత కెటిఆర్ సంతాపం

**హైదరాబాద్,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

కోలీవుడ్ దర్శక దిగ్గజం భారతీరాజా మృతిపట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం ఎంతో కలిచివేసిందని అన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సంతాపం తెలిపారు. భారతీయ సినిమాను వినూత్న మార్గంలో నడిపించిన మహోన్నత కళాకారుడు భారతీరాజా అని కేటీఆర్ కొనియాడారు. ఆయన రూపొందించిన సినిమాలు తరతరాలపాటు ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. భారతీరాజా మరణం తమిళ సినీపరిశ్రమే కాకుండా భారతీయ సినిమాకు తీరని లోటు అని అభిప్రాయపడ్డారు. ఆయన కుటుంబ సభ్యులకు, సినీ పరిశ్రమకు చెందిన సహచరులకు, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. భారతీరాజా ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# భారతీరాజా గొప్ప సృష్టికర్త

**దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ నివాళి**

**అమరావతి,జూన్ 10 (జై భీమ్ న్యూస్):**

ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ లెజెండరీ దర్శకుడు భారతీరాజా మృతి పట్ల స్పందిస్తూ ఎక్స్ వేదికగా భావోద్వేగ పోస్ట్ పెట్టాడు. చిత్ర పరిశ్రమలో తనదైన ముద్ర వేసిన భారతీరాజా మరణం పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేసిన వర్మ.. ఆయన కేవలం ఒక దర్శకుడు మాత్రమే కాదని, సినిమా రంగాన్ని కొత్త కోణంలో చూపించిన ఒక గొప్ప సృష్టికర్త అని వర్మ అభివర్ణించారు. భారతీయ చలనచిత్ర రంగానికి 'శ్రీదేవి' లాంటి దేశంలోనే అతిపెద్ద లేడీ సూపర్ స్టార్‌ను అందించడమే కాకుండా.. సత్యజిత్ రే మార్క్ 'యదార్థవాదాన్ని' హృషికేష్ ముఖర్జీ తరహా 'పాత్రలను', బసు ఛటర్జీ శైలి 'సిట్యుయేషనల్ కామెడీలను' భారతీరాజా అద్భుతంగా మిక్స్ చేశారంటూ వర్మ చెప్పుకోచ్చాడు. నేల విడవని సంప్రదాయాలు, మన మూలాలకు దగ్గరగా ఉండే కథలతో అన్ని వర్గాల ప్రేక్షకులను ఆయన కనెక్ట్ చేశారు. భాషలతో సంబంధం లేకుండా అందరి హృదయాలను గెలుచుకున్న ఆయన ఒక నిజమైన సృష్టికర్త అంటూ రామ్ గోపాల్ వర్మ రాసుకోచ్చాడు.

సమస్యలపై సమరంగా
జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem TV STRUGGLE FOR JUSTICE
సామాన్యుడి ఆయుధంగా

# సూపర్ స్టార్ రజనీకాంత్‌తో సిద్ధాంత విభేదాలు..

**దర్శకుడు భారతీరాజా వ్యక్తిత్వంలోని మరో కోణం!**
**వృత్తి పరంగా రజనీ, భారతీరాజా మధ్య మంచి అనుబంధం**
**అయితే సామాజిక, రాజకీయ అంశాలపై విభేదించుకున్న సినీ దిగ్గజాలు**
**కావేరి జలాల వివాదం సమయంలో విభేదాలు**




దిగ్గజ దర్శకుడు భారతీరాజా మరణంతో ఆయన సినీ ప్రయాణానికి సంబంధించిన ఎన్నో ఆసక్తికరమైన విషయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ప్రేమకథల నుండి సస్పెన్స్ థ్రిల్లర్ల వరకు ఎన్నో అద్భుత చిత్రాలను అందించిన భారతీరాజా గారి కెరీర్‌లో.. సూపర్ స్టార్ రజనీకాంత్‌తో ఆయనకున్న అనుబంధం, వారి మధ్య ఉన్న అభిప్రాయ భేదాలు ఎప్పుడూ ఒక హాట్ టాపిక్‌గా నిలిచేవి. భారతీరాజా దర్శకత్వంలో రజనీకాంత్ నటించిన 'పదహారేళ్ల వయసు' (తమిళ్), 'కోడి పరక్కుదు' వంటి చిత్రాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అయితే, వృత్తిపరంగా ఒకరినొకరు గౌరవించుకున్నప్పటికీ... పలు సామాజిక, రాజకీయ అంశాలపై వీరిద్దరి దారులు వేరుగా ఉండేవి. ముఖ్యంగా తమిళనాడు – కర్ణాటక మధ్య జరిగిన కావేరి జలాల వివాదం సమయంలో వీరి మధ్య విభేదాలు బహిరంగంగా కనిపించాయి. ఆనాడు తమిళ సినీ పరిశ్రమ చేపట్టిన ఆందోళనలపై రజనీకాంత్ చేసిన వ్యాఖ్యలను భారతీరాజా తీవ్రంగా విమర్శించారు. అలాగే, రజనీకాంత్ రాజకీయాల్లోకి వస్తున్నట్లు ప్రకటించినప్పుడు కూడా... తమిళనాడును ఇక్కడి సంస్కృతి, భాష, ప్రాంతీయ భావజాలాన్ని పూర్తిగా అర్థం చేసుకున్న నాయకులే పరిపాలించాలని భారతీరాజా నిర్మొహమాటంగా స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు అప్పట్లో పెద్ద సంచలనంగా మారాయి. అయితే ఈ విమర్శలు కేవలం సిద్ధాంతపరమైనవే కానీ, వ్యక్తిగతంగా రజనీకాంత్‌పై ఆయనకు ఎలాంటి శత్రుత్వం లేదని వారి సన్నిహితులు చెబుతుంటారు. తమిళ సంస్కృతి, భాషపై ఉన్న అమితమైన ప్రేమ వల్లే ఆయన తన అభిప్రాయాలను అంత నిర్భయంగా చెప్పేవారని సినీ విశ్లేషకులు భావిస్తారు. తనకు నచ్చిన విషయానికి మద్దతు ఇవ్వడం, విభేదించిన అంశంపై బహిరంగంగా స్పందించడం ఆయన సహజ స్వభావం. అభిప్రాయ భేదాలు ఎలా ఉన్నా, తమిళ సినీ చరిత్రలో వీరిద్దరి ముద్ర చెరగనిది.

# భయపెట్టనున్న జాన్వీ కపూర్..

**'తుంబాడ్' దర్శకుడితో హారర్ జోనర్‌లో కొత్త సినిమా!**
**'తుంబాడ్' ఫేమ్ రాహి అనిల్ బర్వేతో జాన్వీ సినిమా**
**భారీ బడ్జెట్‌తో క్రీచర్ హారర్ చిత్రంగా రూపకల్పన**
**ప్రస్తుతం చర్చల దశలో ఉన్న ప్రాజెక్ట్**
**అన్నీ కుదిరితే ఈ ఏడాదే చిత్రీకరణ ప్రారంభం**
**జియో స్టూడియోస్ నిర్మాణంలో తెరకెక్కనున్న సినిమా**

బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ వరుసగా భారీ ప్రాజెక్టులతో దూసుకుపోతున్నారు. తాజాగా ఆమె మరో ఆసక్తికర చిత్రానికి అంగీకరించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. కల్ట్ క్లాసిక్ హారర్ ఫిల్మ్ 'తుంబాడ్' ఫేమ్ దర్శకుడు రాహి అనిల్ బర్వే దర్శకత్వంలో ఓ భారీ క్రీచర్ హారర్ చిత్రంలో నటించేందుకు జాన్వీ చర్చలు జరుపుతున్నట్టు బాలీవుడ్ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు ప్రస్తుతం చివరి దశలో ఉన్నాయని సమాచారం. అంతా సవ్యంగా జరిగితే ఈ ఏడాది చివర్లోనే సినిమా సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉంది. ప్రముఖ నిర్మాణ సంస్థ జియో స్టూడియోస్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. 'తుంబాడ్' తర్వాత రాహి అనిల్ బర్వే హారర్ జోనర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన దర్శకత్వంలో సినిమా అనగానే ప్రేక్షకుల్లోను, పరిశ్రమలోను ఆసక్తి నెలకొంది. ఈ చిత్రానికి సంబంధించిన కథ, ఇతర నటీనటుల వివరాలను మేకర్స్ చాలా గోప్యంగా ఉంచుతున్నారు. అయితే, జాన్వీతో చర్చలు ఫలించి, ఆమె ఈ ప్రాజెక్టులో భాగమైతే తన కెరీర్‌లో ఇది మరో ముఖ్యమైన సినిమా అవుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రస్తుతం రాహి అనిల్ బర్వే పలు హారర్ ప్రాజెక్టులతో బిజీగా ఉండగా, వాటిలో ఇది ఒకటని తెలుస్తోంది. ఈ వార్తలపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.





# రామ్ చరణ్ 'పెద్ది' వివాదంపై అదా శర్మ కామెంట్స్

**'పెద్ది' సినిమాలో జాన్వీ పాత్రపై ట్రోలింగ్**
**తాను ఆ సినిమా చూడలేదన్న అదా శర్మ**
**ప్రాజెక్టులు ఎంచుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని హితవు**

'ది కేరళ స్టోరీ'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న అదా శర్మ త్వరలోనే 'గవర్నర్' అనే పవర్‌ఫుల్ చిత్రంతో మన ముందుకు రాబోతున్నారు. మనోజ్ బాజ్‌పేయి ప్రధాన పాత్రలో, చిన్మయ్ మాండ్లేకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ పొలిటికల్ థ్రిల్లర్, 1990ల నాటి భారత ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో తెరకెక్కింది. ఆర్బీఐ గవర్నర్ దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి ఎలా రక్షించారనే యథార్థ సంఘటనల ఆధారంగా విపుల్ షా నిర్మించిన ఈ చిత్రం జూన్ 12న విడుదల కానుంది. ఈ చిత్రం ప్రమోషన్లలో భాగంగా అదా శర్మ.. రామ్ చరణ్ 'పెద్ది' సినిమాలో జాన్వీ కపూర్ పాత్రపై జరుగుతున్న ట్రోలింగ్‌పై ఆసక్తికరంగా స్పందించారు. 'పెద్ది' సినిమాలో మహిళలను అభ్యంతరకరంగా చూపించారనే విమర్శలతో దర్శకుడు బుచ్చిబాబు సనా ఇప్పటికే క్షమాపణలు చెప్పి ఆ సీన్లను తొలగించిన సంగతి తెలిసిందే. దీనిపై అదా మాట్లాడుతూ.. తాను ఆ సినిమాలో నటించలేదని, ఇంకా చూడలేదని చెబుతూనే, ఇండస్ట్రీ బ్యాక్‌గ్రౌండ్ లేని తన ప్రయాణం వేరని, కాబట్టి ఆ వివాదంపై మాట్లాడటం సరైంది కాదని చాకచక్యంగా తప్పించుకున్నారు. అయితే, నటీనటులు, దర్శకులు, రచయితలు ప్రాజెక్ట్‌లను ఎంచుకునేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, మన చిన్న తప్పుడు నిర్ణయం సమాజంపై ప్రభావం చూపుతుందని హెచ్చరించారు. మహిళలకు భిన్నమైన కోణాలు ఉన్న స్క్రిప్టులనే తాను ఇష్టపడతానని ఆమె స్పష్టం చేశారు.

# 'పెద్ది' చిత్రానికి కాసుల వర్షం.. ఆరు రోజుల్లోనే అరుదైన రికార్డు

**బాక్సాఫీస్ వద్ద 'పెద్ది' సినిమా వసూళ్ల వర్షం**
**ఆరు రోజుల్లోనే రూ. 332 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లు**
**వసూళ్ల వివరాలను అధికారికంగా ప్రకటించిన నిర్మాణ సంస్థ**
**రామ్ చరణ్ నటనకు ప్రశంసల వెల్లువ**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా, బుచ్చిబాబు సాన దర్శకత్వంలో వచ్చిన 'పెద్ది' చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా విడుదలైన కేవలం ఆరు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ. 332.1 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టి దూసుకుపోతోంది. జూన్ 4న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ సినిమాకు తొలిరోజు నుంచే మంచి టాక్ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో సినిమా వసూళ్ల వివరాలను నిర్మాణ సంస్థ వృద్ధి సినిమాస్ అధికారికంగా ప్రకటిస్తూ ఓ ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ భారీ విజయం పట్ల చిత్రబృందం ఆనందం వ్యక్తం చేసింది. ఈ సినిమాలో రామ్ చరణ్ నటనకు ప్రేక్షకులు, విమర్శకుల నుంచి విశేష ప్రశంసలు దక్కుతున్నాయి. ఆయన కెరీర్‌లో ఇదొక గుర్తుండిపోయే పాత్రగా నిలుస్తుందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. దీనికి తోడు ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందించిన పాటలు, నేపథ్య సంగీతం సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. ఈ చిత్రంలో రామ్ చరణ్‌కు జోడీగా జాన్వీ కపూర్ నటించగా, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ, రవికిషన్ వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో కనిపించి తమ నటనతో ఆకట్టుకున్నారు.

